
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

గుంటూరు జిల్లా వార్తలు

5

మంగళవారం 26 ఆగస్టు 2025





గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం



నృసింహాలయానికి మాస్టర్ ప్లాన్ రెడీ



- రూ.155 కోట్లతో మంగళగిరి దివ్యక్షేత్రం అభివృద్ధి
- కేంద్ర పథకం 'సాస్కీ' ఆలంబనగా
- యాదాద్రికి ధీటుగా.. ఆధ్యాత్మికం, పర్యాటకం
- చాలెంజ్‌గా తీసుకున్న మంత్రి లోకేశ్

మంగళగిరి, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): మంగళగిరి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దివ్య క్షేత్రాభివృద్ధి మాస్టర్‌ప్లాన్ రెడీ అయిపోయింది. దాదాపు ఎనిమిది నెలలుగా వివిధ కోణాల్లో చర్చించి, పరిశోధించి దీనిని రూపొందించారు. ఇందు కోసం స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేశ్.. దేవదాయ, పర్యాటక, అటవీ, ఆర్‌అండ్‌బీ, మునిసిపల్, రెవెన్యూ శాఖలతో ఇరవైసార్లకు పైగా సమావేశమయ్యారు. ఎట్టకేలకు హైదరాబాద్‌కు చెందిన ఎస్ఎంజీ డిజైన్ ఇంక్ ఆర్కిటెక్చర్ సంస్థ మాస్టర్ ప్లాన్‌ను తయారు చేసింది. దీని ప్రకారం మొత్తం క్షేత్రాభివృద్ధికి రూ.147.53 కోట్లు అవసరమని అంచనా వేశారు. మాస్టర్ ప్లాన్‌లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు ఈ మొత్తాన్ని వెచ్చిస్తారు. ఈ మాస్టర్ ప్లాన్ అంతా ఎగువ, దిగువ సన్నిధులకు వెలుపలివైపు చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించినదే. దీంతోపాటే దిగువ సన్నిధి ఆసాంతాన్ని జీర్ణోద్ధరణ గావించేందుకు మరో రూ.7 కోట్ల దేవదాయశాఖ నిధులను సమాంతరంగా ఖర్చు చేయాలని నిర్ణయించారు. అంటే మొత్తం క్షేత్రాభివృద్ధికి రమారమి రూ.155 కోట్లను ఖర్చు చేయనున్నారు.

రూ 40.42 కోట్లతో రహదారులు

మాస్టర్‌ప్లాన్ ప్రకారం మంగళగిరి కొండ చుట్టూ 3/4 వంతు భాగంలో పాత, కొత్త హైవేలను కలిపే విధంగా వంద అడుగుల రోడ్డును 3.47 కిలోమీటర్ల పొడవునా సరికొత్తగా నిర్మిస్తారు. ఈ రోడ్డు మధ్యలో పానకాలస్వామి ఘాట్ రోడ్డుతో అనుసంధానమయ్యే విధంగా ఉంటుంది. పాత, కొత్త హైవేల రెండు వైపులనుంచి ఎగువ సన్నిధికి చేరుకోవడానికి మార్గం సుగమమవుతుంది. ప్రస్తుత (మిగతా 8వ పేజీలో)



- నృసింహాలయం మాస్టర్‌ప్లాన్

చెరువులకు పూర్వ వైభవం

- జిల్లాలో రూ.7.70 కోట్లతో 19 పనులకు ప్రతిపాదన

గుంటూరు, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం కనుమరుగయ్యే స్థితికి చేరిన మైనర్ ఇరిగేషన్ చెరువులకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రభుత్వాలు నిర్ణయించాయి. మరమ్మతులు, పునర్నిర్మాణం, పునరుద్ధరణ పనుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి కృషి సంచయ్ యోజన(పీఎంకేఎస్‌వై)ను తీసుకొచ్చింది. ఇందులో 60 శాతం కేంద్రం గ్రాంటు కాగా, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటుగా సమకూర్చాల్సి ఉంది. ఈ పథకాన్ని జిల్లాలో సద్వినియోగం చేసేందుకు జలవనరుల శాఖ చర్యలు చేపట్టింది. 19 పనులను రూ. 7.70 కోట్లతో ప్రతిపాదించేందుకు సిద్ధమైంది.

తాడికొండ, ప్రత్తిపాడు నుంచే ప్రతిపాదనలు

పీఎంకేఎస్‌వై పథకం కింద జిల్లాలో తొలి విడతలో ఫిరంగిపురం మండలంలోని హౌస్ గణేష్ చెరువు మరమ్మతులకు రూ. 75 లక్షలు, రేగులగడ్డ ఆర్‌పి ట్యాంకులో మరమ్మతులకు రూ. 22 లక్షలు, నుదురుపాడులోని ఆర్‌పి ట్యాంకు రిపేర్లకు రూ.32 లక్షలు, ప్రత్తిపాడు మండలంలోని యనమదలలో పడమర చెరువు రిపేర్లకు రూ.40 లక్షలు, వట్టిచెరుకూరు మండలంలోని కుర్నూతల చెరువు పనులకు రూ. 38.10 లక్షలు, తాడికొండ గ్రామంలోని అక్కదేవత చెరువు పునరుద్ధరణకు రూ.1.50 కోట్లు, లాం లోని ఆనకట్టు రిపేర్లకు రూ.50 లక్షలకు మొత్తం రూ. 4.07 కోట్లతో పనులు ప్రతిపాదించారు. మరో 12 పనులు రూ.3.63 కోట్లతో ఎస్టిమేట్లు సిద్ధం చేస్తున్నారు. తాడికొండ, ప్రత్తిపాడు మండలాల నుంచే ఈ స్కీమ్ కింద పనులు ప్రతిపాదించారు.

బిల్లు.. జేబుకు చిల్లు

- మళ్లీ మొదటికి 'పల్లె పండుగ' బిల్లుల చెల్లింపులు
- ఉమ్మడి జిల్లాల్లో రూ.78 కోట్ల బకాయిలు
- ఎనిమిది నెలలుగా తప్పని ఎదురు చూపులు

(తెనాలి ఆంధ్రజ్యోతి)

'పల్లె పండుగ' బిల్లుల చెల్లింపు విధానం మళ్లీ మొదటికొచ్చింది. ఉపాధి హామీ పథకం నిధుల తో పల్లెల్లో పెద్ద ఎత్తున ప్రగతి పనులు చేపట్టిన వారి జేబులకు చిల్లు పడేలా కనిపిస్తోంది. ప్రతి గురువారం చెల్లింపులు చేపడతామన్న ప్రభుత్వ హామీ రెండు వారాలకే పరిమితమైంది. పనులు చేస్తే వెంటనే సొమ్ములు వస్తాయని కూటమి నేతలు అప్పులు చేసి సీసీ రోడ్లు, మురుగు కాల్వ లు, పాఠశాలల ప్రహరీల నిర్మాణం వంటి పనులను పల్లెల్లో పెద్ద ఎత్తున చేశారు. పనులు పూర్తయ్యి 8 నెలలు గడుస్తున్నాయి. పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో సూమారు రూ.78 కోట్ల విలువైన బిల్లుల కోసం ఎదురు చూపులు తప్పడం లేదు. బిల్లులు ఇప్పించాలని కొన్ని చోట్ల ఎమ్మెల్యేలపై నేతలు ఒత్తిడి తెస్తున్నారు. ఈ పథకం ప్రారంభంలో మొదటి రెండు వారాలు బిల్లుల చెల్లింపులు సక్రమంగా జరిగాయి. అనంతరం పల్నాడు జిల్లాలో రూ.47 కోట్లు, బాపట్ల జిల్లాలో రూ.23 కోట్లు, గుంటూరు జిల్లాలో రూ.8 కోట్లు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతుండటంతో పనులు చేపట్టిన వారిలో ఆందోళన వ్యక్తమవుతోంది. బిల్లులు చెల్లించి తమను అప్పుల ఊబీ నుంచి బయట పడేయాలని కోరుతున్నారు.

మళ్లీ మొదటికి..

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పార్టీ ద్వితీయ శ్రేణి నేతలు ఉపాధి హామీ పథకం కింద పనులు చేసి, బిల్లులు రాక చేతులు కాల్చుకున్నారు. ప్రస్తుతం అందులో చాలా మంది పల్లె పండుగ పథకం పనులు చేపట్టారు. పాత బిల్లుల మాట ఎలా ఉన్నా.. కొత్త బిల్లులు కూడా నిలిచిపోవడంతో.. పరిస్థితి మళ్లీ మొద టికొచ్చిందని వారు భావిస్తున్నారు. పనులకు డబ్బులు ఖర్చు పెట్టి అప్పులు పాలయ్యామని, వడ్డీలు కట్టలేక పోతున్నామని పార్టీ నేతలు అవేదన వక్తం చేస్తున్నారు.

ఇదేం పంచాయితీ!



సందట్లో సడేమియా!

ఎప్పుడైతే ఇంటి పన్ను పెంచమని ప్రభుత్వం చెప్పిందో పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని కొందరు పంచాయతీ కార్యదర్శులు మెదడుకు పదును పెట్టారు. 2000 నుంచి ఆస్తి పన్ను పెంపు లేదు కాబట్టి తాజా మార్కెట్ విలువ ప్రకారం పన్ను పెంచేందుకు సిద్ధం అయ్యారు. సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను సంప్రదించి.. పలు దఫాలు పెరిగిన మార్కెట్ విలువలను ఆధారంగా ఇంటి పన్ను భారీగా పెంచారు. ఉదహరణకు గతంలో రూ.300 మాత్రమే ఉన్న ఇంటి పన్ను తాజా మార్కెట్ రేటు ప్రకారం రూ.1,300 వరకు వెళ్లింది. ఈ విధంగా పన్ను పెంచుతున్నారన్న సమాచారం బయటకు పొక్కడంతో తీవ్ర దుమారం రేగింది.

ఒక పథకం ప్రారంభించే ముందు.. దానిని ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్యోగులకు సరైన శిక్షణ ఇవ్వకుంటే ఎటువంటి ప్రతికూల పరిస్థితులు ఎదురవుతాయో.. కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన 'స్వర్ణ పంచాయతీ' కార్యక్రమం ఒక మంచి ఉదాహరణ. జీవోలోని అసలు విషయం అర్థం కాక.. పంచాయతీ కార్యదర్శులు ఎడాపెడా ఆస్తి పన్ను పెంపునకు సిద్ధం కావడంతో.. గ్రామీణ ప్రజల్లో ఒక దుష్ప్రచారానికి, ఆందోళనకు కారణమైంది. దీంతో ఉన్నతాధికారులు అప్రమత్తమై.. దిద్దుబాటు చర్యలు చేపట్టారు. పన్ను పెంపు జరిగిన చోట అసెస్మెంట్ల ఆన్‌లైన్ ప్రక్రియకు బ్రేకులు వేశారు.

- 'స్వర్ణ పంచాయతీ' కార్యక్రమంలో పన్ను పోటు
- శిక్షణ లేక.. జీఓలు అర్థం కాని కార్యదర్శులు
- ఎడా పెడా పన్ను పెంచేసిన వైనం
- ప్రభుత్వ ఆదేశాలతో మళ్లీ అసెస్మెంట్‌ల సమీక్ష
- పెంపు 5 శాతమే ఉండే విధంగా ఆదేశాలు

గుంటూరు సిటీ, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): గతంలో కేవలం రూ. 250 మాత్రమే ఉన్న ఇంటి పన్ను ఒకేసారి రూ.1000 అయ్యింది. అసాధారణ పన్ను పోటుతో గ్రామీణ ప్రజలు బేంబేలెత్తి పోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి ఉద్దేశంతో ప్రవేశ పెట్టిన స్వర్ణ పంచాయతీ కార్యక్రమంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. ప్రభుత్వం చెప్పిన సంగతిని పంచాయతీ కార్యదర్శులు సరిగా అర్థం చేసుకోకపోవడంతో ఉమ్మ డి గుంటూరు జిల్లాలోని 1,172 గ్రామ పంచాయతీల్లో ఆందోళన నెలకొంది. అయితే ఉన్నతాధికారులు అప్రమత్తం కావడంతో.. దిద్దుబాటు చర్యలు చేపడుతున్నారు.

ముందుగానే భారీ ప్రచారం?

స్వర్ణ పంచాయతీ కార్యక్రమం.. కార్యాలయాలకే పరిమితమైంది. కానీ, పన్ను బాగా పెంచేశారన్న ప్రచారం భారీగా జరిగింది. ప్రజలపై భారం మోపుతున్నారంటూ వైసీపీ దుష్ప్రచారం ప్రారంభించింది. ప్రజలకు ఇంటి పన్ను పెంపు నోటీసులు ఇవ్వకుండానే ఈ భారీ ప్రచారం పట్ల ప్రభుత్వ వర్గాలు కూడా ఆశ్చర్య పడుతున్నాయి. క్షేత్రస్థాయి సిబ్బంది కొందరు వైసీపీకి లబ్ధి చేకూర్చేందుకు ఈ ప్రచారం అమల్లోకి తెచ్చినట్లు తెలుస్తోంది.

అసలు ఉద్దేశం ఇదీ..

ఈ ఏడాది జనవరిలో స్వర్ణ పంచాయతీ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభు త్వం శ్రీకారం చుట్టింది. ఇంటి పన్ను ఆన్‌లైన్‌లో చెల్లించే అవకాశం కల్పిం చింది. అది కూడా నేరుగా పంచాయతీ జనరల్ ఫండ్‌లో జమ కావడంతో.. ఎప్పుడు కావాలంటే అప్పుడు నగదు డ్రాచేసుకొని వినియోగించుకునే వీలు కల్పించింది. అందులో భాగంగా ప్రతి ఇంటికి మళ్లీ కొలతలు తీసుకొని జీవోకు లోబడి పన్ను పెంపు జరగాలని పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం (మిగతా 8వ పేజీలో)

ప్రభుత్వాసుపత్రుల్లో.. ఆన్‌లైన్ ఓపీ

- ముందుగా ఏరియా వైద్యశాలల్లో..
- భవిష్యత్‌లో ప్రిస్క్రిప్షన్, ల్యాబ్ రిపోర్టులు ఆన్‌లైన్‌లో

రూ. 15 వేలు దాటిన మిర్చి ధర

- మరింత పెరిగే అవకాశాలు

కూలి పని చేసుకుంటూ ఉపాధ్యాయ కొలువు

8



- ప్రారంభమైన వినాయక చవితి సందడి
- జోరుగా గణేష్ ప్రతిమల అమ్మకాలు

ప్రతి మది మురిసేలా!

గుంటూరు, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): చిన్నారుల నుంచి పెద్దల వరకు ఉత్సాహంగా జరుపుకునే వినాయక చవితి వేడుకల సందడి నగరంలో ప్రారంభమైంది. చిన్నపాటి బుజ్జి గణపతి ప్రతిమల నుంచి రెండు అడుగుల విగ్రహాల వరకు స్టాల్స్ కొలువు దీరాయి. రెండు రోజుల ముందుగానే నగరంలోని ప్రధాన ప్రాంతాలైన కొరిటపాడు, పట్టాభిపురం, స్వామి థియేటర్ సెంటర్, నల్లచెరువు, చుట్టుగుంట, మార్కెట్ సెంటర్ వంటి ప్రాంతాల్లో చిన్నపాటి గణపతి ప్రతిమల స్టాల్స్ సోమవారమే ఏర్పాటు చేశారు. కొందరు వ్యాపారులు కేవలం మట్టి గణపతి ప్రతిమలను ఏర్పాటు చేయగా మరికొందరు ప్లాస్ట్ ఆఫ్ పారిస్ (పీవోపీ)తో చేసిన గణపతి ప్రతిమలను అమ్మకాలకు సిద్ధంగా ఉంచారు. మన రాష్ట్రంతో పాటు మహారాష్ట్రలోని పూణే వంటి ప్రాంతాల నుంచి కూడా బుజ్జి గణపతి ప్రతిమలను తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. రంగు రంగుల ఆకర్షణీయ గణపతి ప్రతిమలు కొనుగోలుదారులను ఆకట్టుకుంటున్నాయి.



- బుజ్జి గణపతి ప్రతిమల ధరలను సైజును బట్టి నిర్ణయిస్తున్నారు. నాలుగు అంగుళాల విగ్రహాలు రూ.20 నుంచి ప్రారంభమై రూ. వెయ్యి రూ. 1,500 పైబడి విక్రయిస్తున్నారు. ఈ దఫా ధరలు కాస్త ఎక్కువగానే ఉన్నాయని వ్యాపారులు అంటున్నారు. అయితే అందరికి అందుబాటు ధరల్లో లభ్యమవుతున్నాయని పేర్కొన్నారు.
- నగరంలోని ప్రధాన ప్రాంతాలైన నల్లపాడు రోడ్డు, అమరావతి రోడ్డు, కాకాని రోడ్డులో ఉన్న గణనాథుడి విగ్రహాల తయారీ కేంద్రాల్లో కొనుగోళ్లు ఆదివారం నుంచే ఊపందుకున్నాయి. క్రేన్‌ల సాయంతో భారీ విగ్రహాలను వాహనాలపై తరలిస్తున్నారు.

ప్రారంభ దశలోనే క్యాన్సర్‌ను గుర్తించాలి

- డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి

గుంటూరు మెడికల్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడం ద్వారా రోగుల జీవన కాలం పెరగడంతో పాటు నాణ్యతమైన జీవితం లభిస్తుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి తెలిపారు. సోమవారం గుంటూరు వైద్య కళాశాల గ్యాలరీ హాల్‌లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు ఎన్‌సీడీ 4.0 క్యాన్సర్ స్క్రీనింగ్‌పై నిర్వహించిన పునశ్చరణ శిక్షణ కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. అక్టోబరు నుంచి జిల్లాలో ప్రారంభించే క్యాన్సర్ వ్యాధుల స్క్రీనింగ్ పరీక్షలు, ప్రొటోకాల్ అమలు, వైద్యాధికారుల భూమికపై ఆమె చర్చించారు. అనంతరం 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల ప్రచార చిత్రాలు, కర పత్రాలను డీఎంహెచ్‌వో ఆవిష్కరించారు. నేత్రదాన పక్షోత్సవాలు సోమవారం నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ నేత్రదానం కోసం ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్సీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి రత్నశ్రీ, కన్సల్టెంట్ గిరిధర్, వైద్యాధికారులు డాక్టర్ శ్రీవల్లి, డాక్టర్ అబూబకర్ పాల్గొన్నారు.



శిల్పారామం.. కళాశోభితం

- రాష్ట్ర స్థాయి చేనేత ఉత్పత్తుల మేళా.. 'షీ'
- రాష్ట్రం నలుమూలల నుంచిభారీగా చేనేత ఉత్పత్తులు
- యూపీ, జార్ఖండ్, కశ్మీర్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు నుంచి స్టాల్స్

8

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం

- మృతులు కొలనుకొండ వాసులు



నరేన్, సాత్విక్ (పాత చిత్రాలు)

తాడేపల్లి (కొలనుకొండ), ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఓ రోడ్డు ప్రమాదం.. రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. తాడేపల్లి మండల పరిధిలోని కొలనుకొండ జాతీయ రహదారిపై ఆదివారం అర్ధరాత్రి జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. కొలనుకొండకు చెందిన తోడాల సాత్విక్ (14), వడ్డే శ్రీనరేన్ (15) ఇద్దరు స్నేహితులు.. ఒకే అపార్టుమెంట్‌లో ఉంటారు. తాడేపల్లిలో జరిగిన ఓ ఫంక్షన్‌కు వారివారి కుటుంబసభ్యులతో హాజరయ్యారు. అనంతరం అర్ధరాత్రి ఇంటికి తిరిగి వెళ్లే క్రమంలో నరేన్ వేరే స్నేహితుని ద్విచక్రవాహనంపై సాత్విక్‌ను ఎక్కించుకుని ప్రయాణమయ్యాడు. కొలనుకొండ జాతీయ రహదారిపై జయభేరి అపార్టుమెంట్ ఎదురుగా రోడ్డుపై ఎటువంటి సిగ్నల్స్ వేయకుండా నిలిపివున్న లారీని ఢీకొన్నారు. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. వెనుక వస్తున్న ఇతర స్నేహితులు ఇచ్చిన సమాచారంతో కుటుంబసభ్యులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించి అనంతరం బంధువులకు అప్పగించారు. సాత్విక్ తండ్రి వెంకన్నబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాడేపల్లి ఎస్ఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు. సాత్విక్ తండ్రి వెంకన్నబాబు ఇంటిలిజెన్స్ డిపార్టుమెంట్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు. నరేన్ తల్లి డ్వాక్రా యానిమేటర్‌గా పనిచేస్తున్నారు. సాత్విక్ విజయవాడలో పదో తరగతి చదువుతుండగా, నరేన్ కుంచనపల్లిలో పదోతరగతి చదువుతున్నాడు. తాడేపల్లి ఎస్ఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నృసింహాలయానికి మాస్టర్ ప్లాన్ రెడీ

(5వ పేజీ తరువాయి)


ప్రభుత్వాసుపత్రి వెనుక వైపు నుంచి ఈ కొత్త రోడ్డును ద్వారకా నగర్‌తో అనుసంధానం చేస్తూ 0.37 కిలోమీటర్ల పొడవున ఒక రోడ్డును, ఇందిరా నగర్‌లో ఏపీ ఎస్పీ పశ్చిమ ముఖ ద్వారానికి తూర్పు సమాంతరంగా కొత్త రోడ్డును.. దిగువన ఇప్పటం రోడ్డుతో అనుసంధానం చేస్తూ 0.42 కిలోమీటర్ల పొడవునా మరో రోడ్డు నిర్మాణాన్ని మాస్టర్ ప్లానులో ప్రతిపాదించారు. ఈ తరహా రోడ్ల నిర్మాణంతో యాత్రికులు ఎటువైపు నుంచైనా ఎగువ సన్నిధికి రాకపోకలు సాగించేందుకు బాగా వీలవుతుంది.ఈ మొత్తం రోడ్ల నిర్మాణానికి 33.527 ఎకరాల భూమి అవసరమవుతోంది. ఈ భూమిని ఎయిమ్స్, ఏపీ ఎస్పీ బెటాలియన్, అటవీ, దేవదాయశాఖల నుంచి సేకరించాల్సి ఉంది. పెద్దఎత్తున గ్రీనరీ అభివృద్ధి చేస్తారు. ఇందు కోసం సుమారుగా రూ.40.42 కోట్లను వెచ్చించాల్సి ఉంటుందని అంచనా వేశారు.

రెండు ముఖ ద్వారాలు


కొత్తగా పాత, కొత్త హైవేలను కలుపుతూ కొండ చుట్టూ 3.47 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న వంద అడుగుల రోడ్డుకు ఇరువైపులా రెండు ముఖ ద్వారాలను నిర్మిస్తారు. వీటిని తూర్పు, పశ్చిమ స్వాగత ద్వారాలుగా వ్యవహరిస్తారు. ఇందుకోసం రూ.2 కోట్లను వెచ్చించనున్నారు.పశ్చిమ ముఖద్వారం వద్ద ల్యాండ్‌స్కేప్డ్ రౌండ్ ఫౌంటేన్, గరుత్మంతుడు లేదా హనుమంతుడి నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తారు.

రూ.60 కోట్లతో దిగువ ప్రాంతాభివృద్ధి

దిగువ సన్నిధికి తూర్పు వైపు ప్రాంతమంతా పూర్తిగా మారిపోనుంది. ఈ ప్రాంత అభివృద్ధికి రూ.60 కోట్ల వ్యయం అంచనా వేశారు. రాజగోపురం ఎదురుగా ప్రస్తుతం ఉన్న కళా మండపం స్థానంలో పూజా సామగ్రి దుకాణాలను ఏర్పాటు చేస్తారు. ప్రస్తుత చీకటి కోనేరుకు తూర్పువైపు అంటే ఇప్పుడున్న టీటీడీ కల్యాణ మండపం స్థానంలో కల్చరల్ కాంప్లెక్సు, ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ రెండింటికి ఉత్తరంలో వరుసగా మంగళగిరి చేనేత విక్రయశాల, 800 సీటింగ్ సామర్థ్యం గల ఆడిటోరియం, ఆర్కియాలజీ మ్యూజియం నిర్మిస్తారు. మ్యూజియం ఉత్తరం వైపు 90 కార్లను నిలుపుకునే రీతిలో పార్కింగ్‌ను ఏర్పాటు చేస్తారు. వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి దక్షిణ స్థలంలో హస్త కళల దుకాణ సముదాయాన్ని నిర్మిస్తారు. దాని వెంబడి తూర్పున ప్రభుత్వాసుపత్రి స్థలాన్ని యాత్రికుల వసతి సముదాయంగా అభివృద్ధి చేస్తారు. ఇక్కడ ఉన్న నాలుగు ఎకరాల్లో 80 గదుల వీఐపీ వసతి భవనాలతోపాటు కల్యాణ మండపాన్ని నిర్మిస్తారు. వీటితోపాటు రెండు బాంకెట్ హాల్స్‌ను నిర్మించాలని ప్రతిపాదించారు. వీటికి ఉత్తరంగా సుమారు 60 గదులతో కూడిన యాత్రికుల వసతి భవనాన్ని దానికి ఉత్తరంగా 177 కార్లు, 70 ద్విచక్ర వాహనాలను నిలుపుకునే విధంగా పార్కింగ్ ఏరియాను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ కారు పార్కింగ్‌కు పశ్చిమంగా 15 బస్సులు పట్టే విధంగా మరో బస్ పార్కింగ్‌ను ఏర్పాటు చేస్తారు.



పాత, కొత్త హైవేలను కలుపుతూ కొండచుట్టూ నిర్మించనున్న సరికొత్త రోడ్డు తాలూకు మ్యాపు


భవిష్యత్తులో దిగువ సన్నిధి వ్యూ

రూ.7 కోట్లతో దిగువ సన్నిధి జీర్ణోద్ధరణ

ఇక దిగువ సన్నిధికి ఉత్తరంగా ఉన్న కల్యాణం గ్రౌండును అదే రీతిగా ఉంచుతూ.. దానిని కొంతమేర ఆధునికీకరణ చేపడుతారు. దానికి వెనుక వైపున బజారు స్థలంలో ప్రసాద విక్రయశాలలను ఏర్పాటు చేస్తారు. దేవస్థానం వెనుక పార్కింగ్ ఏరియాలో ఆలయ కార్యనిర్వహణాధికారి కార్యాలయం, వీవీఐపీల విశ్రాంతి భవనాలను నిర్మించాలని ప్రతిపాదించారు. ఇవిగాక దిగువ సన్నిధిలో ప్రధానాలయ విమాన గోపురం, అమ్మవారి విమాన శిఖరం, శ్రీకృష్ణదేవరాయ ముఖ మండపం, వాహన శాల, యాగశాలను పూర్తిగా జీర్ణోద్ధరణ గావించనున్నారు. ఇందుకోసం ఆలయ నిధులు రూ.7 కోట్లను ఖర్చు చేయాలని నిర్ణయించారు.

రూ.20 కోట్లతో ఎగువ సన్నిధి అభివృద్ధి

ఎగువ సన్నిధిలో ముఖ మండప విస్తరణ, శ్రీ పానకాలస్వామి గర్భాలయంలోకి వెళ్లి వచ్చేందుకు రెండు వేర్వేరు మార్గాల ఏర్పాటు, కొండపై కొత్త ప్రవేశ స్వాగత ద్వారం ఏర్పాటు వంటి అభివృద్ధి పనులను రూ.11.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్నారు. ఇక కొండ శిఖర భాగంలో ఉన్న శ్రీ గండాలయస్వామి సన్నిధిని రూ.1.80 కోట్ల వ్యయంతో మరింత అభివృద్ధి చేయనున్నారు. పెదకోనేటిని రూ.3.80 కోట్ల వ్యయంతో పూర్తి స్థాయిలో ఆధునీకరిస్తారు. దిగువ సన్నిధిలో గోపురాలు, ప్రహరీ మరమ్మతులు, తాగు నీటి వసతి, ఎలక్ట్రికల్ పనుల నిమిత్తం రూ.3.75 కోట్లను వెచ్చించాలని నిర్ణయించారు.

ఎకో పార్కు అభివృద్ధికి రూ.12 కోట్లు

మంగళగిరి ఎయిమ్స్ వెంబడి ఇప్పటికే ఉన్న ఎకో పార్కును రూ.12.03 కోట్ల వ్యయంతో మరింత అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. విజయవాడ రోడ్డు వై జంక్షన్ నుంచి ఎయిమ్స్ రోడ్డు కొండ ప్రాంతానికి మధ్య ఎకో పార్కు మెయిన్ గేటు వరకు సుమారు 0.4 కిలోమీటర్ల పొడవునా వివిధ అభివృద్ధి నిర్మాణాలు రానున్నాయి. ఇందులో రెస్టారెంట్, ప్రకృతి సంబంధిత మ్యూజియం, పబ్లిక్ టాయ్‌లెట్స్ కార్లు, బైక్ పార్కింగ్, సమాచార కేంద్రం తదితర నిర్మాణాలను చాల ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయబోతున్నారు.

సాస్కీ నిధులు రూ.100 కోట్లు..

ఈ అభివృద్ధికి కావల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వ పథకం సాస్కీ నుంచి రాబట్టేవిధంగా రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారు. మూలధన పెట్టుబడుల కోసం రాష్ట్రాలకు ప్రత్యేక సాయంగా కేంద్రం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. వడ్డీ లేని రుణాలను ఈ పథకం కింద ఇస్తారు. వీటిని రాష్ట్ర ప్రభుత్వాలు తిరిగి యాభై ఏళ్లలో చెల్లించాలి. ఈ పథకం కింద మంగళగిరి క్షేత్రాభివృద్ధికి సుమారు రూ.100 కోట్ల వరకు మంజూరయ్యే అవకాశాలు ఉన్నాయి. మిగతా నిధులను రాష్ట్ర ప్రభుత్వం, ఆర్‌అండ్‌బీ, పర్యాటక, పట్టణాభివృద్ధిశాఖల నుంచి మంజూరు చేయించే అవకాశాలున్నాయి.

మల్లేశ్వరుని దర్శించిన జిల్లా జడ్జి దంపతులు


గుంటూరు జిల్లా జడ్జి జస్టిస్ బీ సాయికళ్యాణచక్రవర్తి దంపతులకు జ్ఞాపిక అందజేస్తున్న ఆలయ ఉప కమిషనర్ లీలా కుమార్

పెదకాకాని, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): పెదకాకానిలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవస్థానాన్ని, గుంటూరు జిల్లా జడ్జి జస్టిస్ బీ సాయి కళ్యాణ చక్రవర్తి దంపతులు సోమవారం దర్శించారు. ఆలయ మర్యాదలతో జస్టిస్ దంపతులకు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో మల్లేశ్వర స్వామి వారికి, భ్రమరాంభ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపించారు. జస్టిస్ దంపతులను శేష వస్త్రముతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు ఆలయ ఉప కమిషనర్ లీలా కుమార్ అందజేశారు.

గురజాల డీసీసీబీ అక్రమాలపై విచారణ

సెప్టెంబరు 22 నాటికి ముగించాలని ప్రభుత్వ ఆదేశం

గుంటూరు సిటీ, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ హయాంలో అనేక అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్న పల్నాడు జిల్లా గురజాల డీసీసీబీ (జిల్లా సహకార కేంద్ర బ్యాంకు) బ్రాంచ్ అక్రమాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విచారణను సెప్టెంబరు 22 నాటికి పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ ఎక్స్ అఫీషియో కార్యదర్శి బుడితి రాజశేఖర్ సోమవారం జీఓ 742 విడుదల చేశారు. గురజాల డీసీసీబీ శాఖలో సుమారు రూ. 11 కోట్ల అక్రమాలు జరిగినట్లు గతంలో ఆరోపణలు వెలువెత్తాయి. బ్రాంచ్ పరిధిలోని కోల్డ్ స్టోరేజ్ పేరిట కూడా భారీ మోసం జరిగింది. రైతులకు తెలియకుండానే వారి పేర్లతో రుణాలు పొందటం, స్టాక్ మాయం చేయటం వంటి అక్రమాలు చోటు చేసుకున్నాయి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	111, 119, 130
చికెన్ విత్ స్కిన్(కిలో)	210.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	220.00

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్‌రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నిబంధనలలోని రూల్ 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు: 1) వేమూరి నాగ హేమ అనిల్ కుమార్, తండ్రి : వెంకట హనుమంతరావు, డి.నెం. 12-14-18/3, శివాలయం గుడి ఎదురు, కొత్తపేట, గుంటూరు టౌన్ & జిల్లా - 522001. **2) వేమూరి గురువర్ధనాదేవి,** భర్త : నాగ హేమ అనిల్‌కుమార్, డి.నెం. 12-14-18/3, శివాలయం గుడి ఎదురు, కొత్తపేట, గుంటూరు టౌన్ & జిల్లా - 522001. **3) వేమూరి నాగ చంద్రశేఖర్,** తండ్రి : వెంకట హనుమంతరావు, డి.నెం. 12-14-18/3, శివాలయం గుడి ఎదురు, కొత్తపేట, గుంటూరు టౌన్ & జిల్లా - 522001. **4) వేమూరి లక్ష్మీ చంద్ర,** భర్త : నాగ చంద్రశేఖర్, డి.నెం. 12-14-18/3, శివాలయం గుడి ఎదురు, కొత్తపేట, గుంటూరు టౌన్ & జిల్లా - 522001. **5) కాలేపల్లి మారుతి పవన్ కుమార్,** తండ్రి : జగన్ మోహన్‌రావు, ఫ్లాట్ నెం. 201, గౌరి ఎన్‌క్లేవ్, ఐపిడి కాలనీ, సంగడిగుంట, గుంటూరు టౌన్ & జిల్లా - 522003.

సర్/మేడమ్,

విషయం:- 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) నిబంధనలుతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయిపడిన మొత్తాలను వసూలు చేయుటకు ఋణగ్రస్తులగు: **వేమూరి నాగ చంద్రశేఖర్ మరియు వేమూరి లక్ష్మీ చంద్ర గార్లకు** చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.

సూచిక: రుణ ఒప్పందం నెం. GNTR4TF1806300021.

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" NCLT, చెన్నై ఉత్తరువుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్పుచెందింది. ఇది తేది 30-11-2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్ తేది 30-11-2022 ద్వారా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్పుచెందింది. దీని **రిజిస్టర్డ్ కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, దక్షిణ దిశ, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032 మరియు జోనల్ కార్యాలయం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్‌రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034 మరియు బ్రాంచి ఆఫీస్ : గుంటూరు -2 (ఇక నుంచి కంపెనీగా/రుణదాతగా పిలవబడేది).**

సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షను 13(2) క్రింద **తేది. 26.08.2022న జారీ చేసిన డిమాండ్ నోటీసుతో** పేర్కొన్న **తేది. 26.08.2022 నాటికి బకాయి మొత్తం రూ. 72,01,401/- (అక్షరాలా డెబ్బై రెండు లక్షల ఒక్క వేయి నాలుగు వందల ఒక్క రూపాయి మాత్రమే)** తో పాటు ఇటీవల వడ్డీ /ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) నిబంధనలులోని రూల్ 8తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను **తేది. 03.12.2022న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకొనిరి. మరియు చట్టంలోని సెక్షను 14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో **తేది. 18-07-2025న భౌతిక స్వాధీనం** కూడా చేసుకొనిరి.

సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఇ-వేలం ద్వారా. ఈ నోటీసు ప్రచురించిన తేది ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఇ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఇ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.

అందువల్ల మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడ్డ మొత్తంతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అయిన ఖర్చులను మరియు అయిన ఇటీవల వడ్డీ, ఖర్చులు, ఛార్జీల మొత్తాన్ని అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా చెల్లించినచో, ఆస్తి అమ్మకంపై ఏలాంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.

ఋణగ్రహీత వేమూరి నాగ చంద్రశేఖర్ మరియు వేమూరి లక్ష్మీ చంద్ర గార్లకి చెందిన షెడ్యూల్ ఆస్తుల వివరాలు
గుంటూరు ఎస్.ఆర్.ఓ., డాక్యుమెంట్ నెం. 4377/2007, గుంటూరు ఎస్.ఆర్.ఓ.

గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, పాత గుంటూరు బూర్లేవారి వీధి, మున్సిపల్ పాత వార్డు నెం. 7, బ్లాక్ నెం. 4, టి.ఎస్.నెం. 442 వద్ద 144. 2/9 చ॥గ॥లు లేదా 120.59 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము మరియు ఒక ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ బిల్డింగ్ అందలి ఉన్నది దానికి చెందిన డోర్ నెంబర్లు 16-18-91/ఏ మరియు 16-18-91. **హద్దులు : తూర్పు :** ఈ ఇంటి కాంపౌండ్ వాల్ మరియు తుళ్ళూరు శివ తదితరుల ఇంటిని ఆనుకొని ఉన్నది - 49.2 అ॥, **దక్షిణం :** బూర్లేవారి వీధి అనగా మున్సిపల్ రోడ్డు - 27.9 అ॥, **పడమర :** మున్సిపల్ రోడ్డు - 48.6 అ॥, **ఉత్తరం :** మున్సిపల్ రోడ్డు - 24.9 అ॥. పై సరిహద్దుల మధ్య 144.2/9 చ॥గ॥లు లేదా 120.59 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము మరియు ఒక ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ బిల్డింగ్ కలిగి ఉన్నది దానికి చెందిన డోర్ నెంబర్లు 16-18-91/ఏ మరియు 16-18-91 మాత్రమే. (ఈ ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 4377/2007, గుంటూరు ఎస్.ఆర్.ఓ.)

ప్రదేశం : గుంటూరు
తేది : 23-08-2025
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్‌రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నిబంధనలలోని రూల్ 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు: 1) శ్రీ హరికృష్ణ బాపట్ల, తండ్రి : రాధాకృష్ణమూర్తి, ఫ్లాట్ నెం. 201, స్వాతి అవెన్యూ, 7/3, చంద్రమౌళినగర్, గుంటూరు జిల్లా - 522006. **2) వెంకటేశ్వరరావు బలుసు,** తండ్రి : రఘురాములు, డి.నెం. 4-15-126/1/ఎ, 9వ లైన్, భారత్‌పేట, గుంటూరు టౌన్ & జిల్లా.

సర్/మేడమ్,

విషయం:- 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) నిబంధనలుతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయిపడిన మొత్తాలను వసూలు చేయుటకు ఋణగ్రస్తులగు: **శ్రీ హరికృష్ణ బాపట్ల** గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.

సూచిక: రుణ ఒప్పందం నెం. GNTR4TF1601260003.

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" NCLT, చెన్నై ఉత్తరువుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్పుచెందింది. ఇది తేది 30-11-2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్ తేది 30-11-2022 ద్వారా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్పుచెందింది. దీని **రిజిస్టర్డ్ కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, దక్షిణ దిశ, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032 మరియు జోనల్ కార్యాలయం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్‌రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034 మరియు బ్రాంచి ఆఫీస్ : గుంటూరు -2 (ఇక నుంచి కంపెనీగా/రుణదాతగా పిలవబడేది).**

సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షను 13(2) క్రింద **తేది. 10.07.2023న జారీ చేసిన డిమాండ్ నోటీసుతో** పేర్కొన్న **తేది. 10.07.2023 నాటికి బకాయి మొత్తం రూ. 1,41,52,232/- (అక్షరాలా ఒక కోటి నలభై ఒక్క లక్ష యాభై రెండు వేల రెండు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే)** తో పాటు ఇటీవల వడ్డీ /ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) నిబంధనలులోని రూల్ 8తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను **తేది. 17.11.2023న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకొనిరి. మరియు చట్టంలోని సెక్షను 14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో **తేది. 23-07-2025న భౌతిక స్వాధీనం** కూడా చేసుకొనిరి.

సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఇ-వేలం ద్వారా. ఈ నోటీసు ప్రచురించిన తేది ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఇ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఇ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.

అందువల్ల మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడ్డ మొత్తంతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అయిన ఖర్చులను మరియు అయిన ఇటీవల వడ్డీ, ఖర్చులు, ఛార్జీల మొత్తాన్ని అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా చెల్లించినచో, ఆస్తి అమ్మకంపై ఏలాంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.

ఋణగ్రహీత శ్రీ హరికృష్ణ బాపట్ల గారికి చెందిన షెడ్యూల్ ఆస్తుల వివరాలు
గుంటూరు ఎస్.ఆర్.ఓ., డాక్యుమెంట్ నెం. 1095/2012

గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, స్వరాజ్ నగర్, 1వ లైన్ వెనుక, మోతీలాల్ నగర్, మున్సిపల్ పాత వార్డు నెం. 5, కొత్త వార్డు నెం. 7, ప్రెజెంట్ వార్డు నెం. 22, బ్లాక్ నెం. 1, టి.యస్.నెం. 24 వద్ద మొత్తం ఎకరా 3.42253 సెంట్లలోని ఆస్తి నందు 356 చ॥గ॥లు లేదా 297.65 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలము దానికి చెందిన మున్సిపల్ డోర్ నెం. 8-10-197/ఏ మరియు విఎల్‌టి అసెస్ట్ నెం. 1770. **హద్దులు : తూర్పు :** తోటకూర శ్రీనివాసరావు, వేముల కాళిదాసు మరియు పల్లెపు కామేశ్వరరావు గార్లకి చెందిన ఆస్తి - 77.6 అ॥, **దక్షిణం :** మున్సిపల్ కార్పోరేషన్ రోడ్డు - 41.0 అ॥, **పడమర :** తాళ్ళూరి కోటేశ్వరరావు, షేక్ జాన్ ఆస్తిని అనుకొని ఉన్న ఈ ఆస్తికి చెందిన కాంపౌండ్ వాల్-76.0 అ॥. **ఉత్తరం :** పానకాల తిరుపతయ్య గారి ఇంటి గోడ - 42.0 అ॥. పై హద్దుల మధ్య 356 చ॥గ॥లు లేదా 297.65 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలము దానికి చెందిన మున్సిపల్ డోర్ నెం. 8-10-197/ఏ మరియు విఎల్‌టి అసెస్ట్ నెం. 1770 మాత్రమే. (ఈ ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 1095/2012, గుంటూరు ఎస్.ఆర్.ఓ.)

ప్రదేశం : గుంటూరు
తేది : 23-08-2025
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

CUB సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
TRUST AND EXCELLENCE SINCE 1904

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001.
ఇ-మెయిల్ ఐడి: crmd@cityunionbank.in,
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు:నం.1) శ్రీ పి.వెంకట రమణ భాస్కర్ తండ్రి పి.వి.ఎస్.ఆర్.మూర్తి, 7-231-11/3, రెవెన్యూ కాలనీ, 2వ లేన్, ఎస్ఎస్ఎన్ కాలేజ్ సమీపాన, శివాజీ నగర్, మంగమూరు డొంక, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. నం.2) శ్రీమతి పాటిబండ లక్ష్మి శ్యామల, భర్త పి.వెంకట రమణ భాస్కర్, 7-231-11/3, రెవెన్యూ కాలనీ, 2వ లేన్, ఎస్ఎస్ఎన్ కాలేజ్ సమీపాన, శివాజీ నగర్, మంగమూరు డొంక, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. వారి నుండి **21.07.2025** నుండి ఛార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏమేని ఇతర బకాయితో కలిపి **20.07.2025** నాటికి **రూ.3,03,64,568/- (రూపాయలు మూడు కోట్ల మూడు లక్షల అరవై నాలుగు వేల ఐదు వందల అరవై ఎనిమిది మాత్రమే)** లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద **సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌**కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి/ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు- సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూల్ -ఎ: (శ్రీ పి.వెంకటరమణ భాస్కర్, తండ్రి పివిఎస్ఆర్ మూర్తికి చెందిన ఆస్తి)

(ఐటమ్ నం.1): గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, పాత నరసరావుపేట జిల్లా రిజిస్ట్రేషన్, బాపట్ల సబ్-రిజిస్ట్రేషన్, బాపట్ల మున్సిపాలిటీ, పశ్చిమ బ్లాక్ నం.4, ఇమ్మడిశెట్టివారి పాలెం, డి.నం.4-22 సమీపాన, మారుప్రోలువారి గ్రామం, డి.నం.104 వద్ద గల ఖాళీ స్థలం. ప్లాట్ నం.1 షెడ్యూలు ఆస్తి **సరిహద్దులు:** తూర్పు: ఇమ్మడిశెట్టి హనుమాయమ్మ - 60 అడుగులు, దక్షిణం: ఇమ్మడిశెట్టి పోతురాజు - 36 అడుగులు, పశ్చిమం: ప్లాట్ నం.2-60 అడుగులు, ఉత్తరం: 25 అడుగుల వెడల్పు రోడ్డు-36 అడుగులు. ఈ సరిహద్దులలో స్థలం విస్తీర్ణం 240 చ.గ.లు లేదా 201.6 చ.మీ.లు.

(ఐటమ్ నం.2): గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, పాత నరసరావుపేట జిల్లా రిజిస్ట్రేషన్, బాపట్ల సబ్-రిజిస్ట్రేషన్, బాపట్ల మున్సిపాలిటీ, పశ్చిమ బ్లాక్ నం.4, ఇమ్మడిశెట్టివారి పాలెం, డి.నం.4-22 సమీపాన, మారుప్రోలువారి గ్రామం, డి.నం.104 వద్ద గల ఖాళీ స్థలం. ప్లాట్ నం.2 షెడ్యూలు ఆస్తి **సరిహద్దులు:** తూర్పు: ప్లాట్ నం.1-60 అడుగులు, దక్షిణం: ఇమ్మడిశెట్టి పోతురాజు - 36 అడుగులు, పశ్చిమం: ప్లాట్ నం.3 - 60 అడుగులు, ఉత్తరం: 25 అడుగుల వెడల్పు రోడ్డు - 36 అడుగులు. ఈ సరిహద్దులలో స్థలం విస్తీర్ణం 240 చ.గ.లు లేదా 201.6 చ.మీ.లు.

(ఐటమ్ నం.3): గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, పాత నరసరావుపేట జిల్లా రిజిస్ట్రేషన్, బాపట్ల సబ్-రిజిస్ట్రేషన్, బాపట్ల మున్సిపాలిటీ, పశ్చిమ బ్లాక్ నం.4, ఇమ్మడిశెట్టివారి పాలెం, డి.నం.4-22 సమీపాన, మారుప్రోలువారి గ్రామం, డి.నం.104 వద్ద గల ఖాళీ స్థలం. ప్లాట్ నం.3 షెడ్యూలు ఆస్తి **సరిహద్దులు:** తూర్పు: ప్లాట్ నం.1- 60 అడుగులు, దక్షిణం: ఇమ్మడిశెట్టి పోతురాజు - 33 అడుగులు, పశ్చిమం: మున్నంవారిపాలెం రోడ్డు - 62.9 అడుగులు, ఉత్తరం: 25 అడుగుల వెడల్పు రోడ్డు - 51.4 అడుగులు. ఈ సరిహద్దులలో స్థలం విస్తీర్ణం 287.5 చ.గ.లు లేదా 241.5 చ.మీ.లు.

(ఐటమ్ నం.4): గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, పాత నరసరావుపేట జిల్లా రిజిస్ట్రేషన్, బాపట్ల సబ్-రిజిస్ట్రేషన్, బాపట్ల మున్సిపాలిటీ, పశ్చిమ బ్లాక్ నం.4, ఇమ్మడిశెట్టివారి పాలెం, డి.నం.4-22 సమీపాన, మారుప్రోలువారి గ్రామం, డి.నం.104 వద్ద గల ఖాళీ స్థలం. ప్లాట్ నం.8 షెడ్యూలు ఆస్తి **సరిహద్దులు:** తూర్పు: ఇమ్మడిశెట్టి హనుమాయమ్మ - 60 అడుగులు, దక్షిణం: ప్లాట్ నం.4 - 36 అడుగులు, పశ్చిమం: ప్లాట్ నం.9 - 60 అడుగులు, ఉత్తరం: 25 అడుగుల వెడల్పు రోడ్డు - 36 అడుగులు. ఈ సరిహద్దులలో స్థలం విస్తీర్ణం 240 చ.గ.లు లేదా 201.6 చ.మీ.లు.

(ఐటమ్ నం.5): గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, పాత నరసరావుపేట జిల్లా రిజిస్ట్రేషన్, బాపట్ల సబ్-రిజిస్ట్రేషన్, బాపట్ల మున్సిపాలిటీ, పశ్చిమ బ్లాక్ నం.4, ఇమ్మడిశెట్టివారి పాలెం, డి.నం.4-22 సమీపాన, మారుప్రోలువారి గ్రామం, డి.నం.104 వద్ద గల ఖాళీ స్థలం. ప్లాట్ నం.9 షెడ్యూలు ఆస్తి **సరిహద్దులు:** తూర్పు: ప్లాట్ నం.8 - 60 అడుగులు, దక్షిణం: ప్లాట్ నం.5 - 36 అడుగులు, పశ్చిమం: ప్లాట్ నం.10 - 60 అడుగులు, ఉత్తరం: 25 అడుగుల వెడల్పు రోడ్డు - 36 అడుగులు. ఈ సరిహద్దులలో స్థలం విస్తీర్ణం 240 చ.గ.లు లేదా 201.6 చ.మీ.లు.

(ఐటమ్ నం.6): గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, పాత నరసరావుపేట జిల్లా రిజిస్ట్రేషన్, బాపట్ల సబ్-రిజిస్ట్రేషన్, బాపట్ల మున్సిపాలిటీ, పశ్చిమ బ్లాక్ నం.4, ఇమ్మడిశెట్టివారి పాలెం, డి.నం.4-22 సమీపాన, మారుప్రోలువారి గ్రామం, డి.నం.104 వద్ద గల ఖాళీ స్థలం. ప్లాట్ నం.10 షెడ్యూలు ఆస్తి **సరిహద్దులు:** తూర్పు: ప్లాట్ నం.9 - 60 అడుగులు, దక్షిణం: ప్లాట్ నం.6 - 36 అడుగులు, పశ్చిమం: కోలా సుమతి వదలిన భూమి - 60 అడుగులు, ఉత్తరం: 25 అడుగుల వెడల్పు రోడ్డు - 36 అడుగులు. ఈ సరిహద్దులలో స్థలం విస్తీర్ణం 240 చ.గ.లు లేదా 201.6 చ.మీ.లు. ఐటమ్‌లు 1 నుండి 6 వరకు పై సరిహద్దులలో స్థలం విస్తీర్ణం 1487.5 చ.గ.లు లేదా 1249.5 చ.మీ.లు.

రిజర్వు ధర: రూ. 31,00,000/-
(రూపాయలు ముప్పై ఒక్క లక్షలు మాత్రమే)

షెడ్యూల్ -బి: (శ్రీమతి పాటిబండ లక్ష్మీశ్యామల, భర్త: పి.వెంకటరమణ భాస్కర్‌కు చెందిన ఆస్తి)

గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, నరసరావుపేట సబ్-రిజిస్ట్రేషన్, బాపట్ల సబ్‌రిజిస్ట్రేషన్, బాపట్ల మున్సిపల్ ఏరియా, పశ్చిమ బ్లాక్ నం.4, ఇమ్మడిశెట్టివారి పాలెం సమీపాన డి.నం.డబ్ల్యుబి-4-22 మరియు డి.నం.103/1బి సమీపాన ఎ.2-22 సెంట్ల విస్తీర్ణం, ఎ.1-84 సెంట్లు మరియు ఇందులో డి.నం.105/1, ఎ.4-80 సెంట్లలో ఎ.0-78 సెంట్ల విస్తీర్ణం గల ఖాళీ స్థలంలో గల రెండు విస్తీర్ణాలు ఒక ఐటమ్‌గా మొత్తం విస్తీర్ణం ఎ.2-62 సెంట్లలో షెడ్యూల్ ఆస్తి **సరిహద్దులు:** తూర్పు: వేమూరి కమలమ్మకు విక్రయించిన ఆస్తి, దక్షిణం: ప్రభుత్వ డొంక, పశ్చిమం: వేమూరి జ్యోతిలక్ష్మి ఆస్తి, ఉత్తరం: అకుతోట నాగేశ్వరరావు & ముదుగు బిక్షులు రెడ్డి స్థలాలు. ఈ సరిహద్దులలో స్థలం విస్తీర్ణం ఎ.0-33 సెంట్లు లేదా 1597.2 చ.గ.లు లేదా 1341.64 చ.మీ.లు.

రిజర్వు ధర: రూ. 33,00,000/-
(రూపాయలు ముప్పై మూడు లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది	ప్రదేశం
19-09-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు - అరండల్‌పేట శాఖ, కల్పతరు హౌస్, 6-9-24, 9/1, అరండల్ పేట్, గుంటూరు - 522002 టెలిఫోన్ నం.0863-2219091, సెల్ నం.9347099363, 8925876329

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :

1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది **మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు - అరండల్‌పేట శాఖ, కల్పతరు హౌస్, 6-9-24, 9/1, అరండల్ పేట్, గుంటూరు - 522002** వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను **"సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్"** పేరున తీసిన రిజర్వు ధరలో **10 శాతం** బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన **మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్** వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు **టెలిఫోన్ నం.0863-2219091, సెల్ నం.9347099363, 8925876329**లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన **మ.01.00 గం.కు** కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన **వెంటనే** అమ్మకం మొత్తంలో **25% (చెల్లించిన బయానా కలిపి)** చెల్లించాలి మరియు మిగిలిన **75%** మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి **15 రోజులలోగా** చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన **25%** మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన ఛార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏమేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 25.08.2025
అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వరంగ సంస్థ
అసెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, S.R.నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8 నిబంధనలు చూడగలరు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 నిబంధనతో చదవబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

[illegible]

రిజర్వు ధర: రూ. 60,24,000/- ధరావత్తు: రూ. 6,02,400/- బిడ్ పెంపు: రూ. 61,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 11.09.2025, ఉ.12:00 గం. నుండి సా.5:00 గం. వరకు

[illegible]

తేది: 21.08.2025
ప్రదేశం: హైదరాబాద్
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ శాఖ

ఫిర్యాదులను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలి

● మేయర్ కోవెలమూడి రవీంద్ర


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మేయర్ కోవెలమూడి రవీంద్ర

గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ప్రజల వద్ద నుండి వచ్చే పిర్యాదులను నిర్దేశిత సమయంలోపు పరిష్కరించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. సోమవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరం నందు నిర్వహించిన (పీజీఆర్ఎస్) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని, ప్రజల వద్ద నుండి పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంద న్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్య మిస్తున్నారని, అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, ప్రజల నుంచి వచ్చే పిర్యాదులను అధికారులు నిర్దేశిత సమయంలోపు పరిష్కరించాలన్నారు.

గడువులోగా సమస్యలు పరిష్కరించాలి : కమిషనర్

గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పీజీఆర్ఎస్ లో ప్రజలు అందించే అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కారం చేయాలని, ప్రతి సోమవారం అర్జీల పురోగతిపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహిస్తామని కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్‌లో డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అర్జీల పరిష్కారంపై జీఎంసీ పీఎంయూ బృందం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు అర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా 33 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 16, ఇంజనీరింగ్ విభాగం 9, రెవెన్యూ విభాగం 4, ప్రజారోగ్య విభాగం 2, పరిపాలన విభాగం 1, అకౌంట్స్ విభాగానికి సంబందించి 1 ఫిర్యాదు అందాయన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డీ శ్రీనివాసరావు, సీహెచ్ శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఎంటహెచ్(ఇంచార్జి) రామారావు, మేనేజర్ బాలాజీ, బాషా పాల్గొన్నారు.

పర్యావరణ రహితంగా చవితి జరుపుకోవాలి

గుంటూరుకార్పొరేషన్,ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): మట్టి గణపతే మహా గణపతి అని ప్రతి ఒక్కరూ పర్యావరణహిత వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని కమిషనర్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు.సోమవారం 18వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ పర్యావరణహిత పండుగ చేసుకోవాలని రూపొందించిన వాల్ పోస్టర్ ని కమిషనర్ తమ చాంబర్ లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, ఇర్రి సాయి పాల్గొన్నారు.

ఇళ్ల నుంచి వ్యర్థాలను తడి, పొడిగా వేరు చేసి తీసుకోవాలి

నగరపాలక సంస్థ పరిధిలో ఇళ్ల నుంచి వ్యర్థాలను తడిపొడిగా వేరు చేసి తీసుకోవాలని, నగర ప్రజలు కూడా వ్యర్థాలను వేరు చేసి ఇవ్వాలని కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం నెహ్రూనగర్, ఆకులవారి తోట, అంకమ్మ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో డిఈఈ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

నలుగురు కలవటమే కవిత్వం

గుంటూరు(తూర్పు), ఆగస్టు25(ఆంధ్రజ్యోతి): నలుగురు కలిస్తే మంచి కవిత్వం వస్తుందని సాహితీ వేత్త డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. గుంటూరు జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో కవిత్వం కాసేపు కార్యక్రమాన్ని స్థానిక ఎస్వీఎన్ కాలనీలో సోమేపల్లి వెంకట సుబ్బయ్య నివాసంలో జరిగింది. సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్ ఎమ్ సుభాని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. సమకాలీన కవులలో కొంతమంది చక్కని కవిత్వాన్ని రాస్తున్నారని చెప్పారు. మంచి కవిత్వం వ్రాయాలంటే అధ్యయనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వశిష్ట, నానా, బండికల్లు జమదగ్ని, కొణతం నాగేశ్వరరావు, మెట్టు శ్రీనివాసరెడ్డి, తాటికోల పద్మావతి, సుభద్రా క్రిష్ణ, పింగళి భాగ్యలక్ష్మి, పింగళి గిరిభూషణ్ రావు, రమణి సంబరాజు, ఎస్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదభరితంగా వినాయక మండపం


విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తాడు కట్టిన నిర్వాహకులు

గుంటూరు, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): అమరావతి రోడ్డులోని అన్నదాన సత్రం పక్కనున్న నాయుడుపేట రోడ్డులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తాడు కట్టిన వినాయక మండపం ప్రమాద భరితంగా మారింది. చిన్నపాటి చిరు జల్లులు కురిసినా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాద ముందని ఆందోళన చెందుతున్నారు. పైగా తాడు తాకుతూ చిన్నారులు కానీ వృద్ధులు కానీ ట్రాన్స్‌ఫార్మర్ వైపునకు రాకపోకలు సాగిస్తే పెద్ద ప్రమాదమే జరుగుతుందని చెబుతున్నారు. ప్రమాదం లేకుండా వినాయక చవితి ఉత్సవం జరుపుకునేలా నిర్వాహకులతో పాటు విద్యుత్‌శాఖ సిబ్బంది కూడా పర్యవేక్షించాలని కోరుతున్నారు.

మట్టి గణపతులకు ప్రాధాన్యం ఇవ్వండి

● నిమ్మల శేషయ్య పిలుపు


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నిమ్మల శేషయ్య తదితరులు

గుంటూరు, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ హిత వినాయక చవితిని నిర్వహించుకోవాలని, మట్టి విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వాలని టీడీపీ నేత నిమ్మల శేషయ్య పిలుపు నిచ్చారు. పవనిజం అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆయన మట్టి విగ్రహాలను పూజిద్దాం కార్యక్రమ వాల్ పోస్టర్, మట్టి విగ్రహాలను ఆవిష్కంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వినాయక చవితి పర్వదినాన్ని అందరం భక్తిశ్రద్ధలతో ఆచరిస్తూ, ప్రకృతిని కాపాడే బాధ్యతను గుర్తుంచుకో వాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయన రంగులు నీటి కాలుష్యానికి కారణమవుతున్నాయన్నారు. నదులు, చెరువులు, భూగర్భ జలాలు కలుషితం అవుతూ, పర్యావరణానికి తీవ్రమైన హాని కలుగుతోందని, అందువల్ల అందరూ ప్రకృతి మిత్ర మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి, వాటిని పూజించమని మనవి చేశారు. కార్యక్రమంలో పవనిజం అసోసియేషన్ ఏపీ ప్రెసిడెంట్ కొనిదే మోహన్ గోపీకృష్ణ, వినోద్, రాజా, భరత్, కిషోర్, విజయ్ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్లో యువతి ఆత్మహత్యాయత్నం

గుంటూరు, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో దివ్య అనే యువతి ఆదివారం రాత్రి ఎలుకల ముందు తిని ఆత్మహత్యాయత్నం చేసింది. ఓ కేసు విషయంలో పోలీసులు పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. దివ్య ఇద్దరు మహిళల నుంచి బంగారం తీసుకుంది. తిరిగి వారి బంగారం వారికి ఇచ్చే విషయంలో వివాదం నెలకొనడంతో బాధితులు అరండల్‌పేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఆ బంగారు ఆభరణాలను బాధితులకు ఇచ్చేందుకు ఒప్పుకుంది. అయితే అందులో ఓ ఆభరణం తగ్గడంతో ఈ విషయంపై పోలీసులు ఆమెను విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమె ఎలుకల మందు తీసుకుంది. వెంటనే ఆమెను జీజీహెచ్‌కు తరలించారు.

సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలి

● కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి

● ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 256 అర్జీలు


అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి, జేసీ భార్గవతేజ, డీఆర్వో ఖాజావలి తదితరులు

గుంటూరు(తూర్పు), ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. కార్యక్రమానికి 256 అర్జీలు వచ్చాయి. జేసీ భార్గవతేజ, డీఆర్వో ఖాజావలీ, డిప్యూటి కలెక్టర్లు లక్ష్మికుమారి, గంగరాజు, ఎస్సీ కార్పోరేషన్ ఈ డి శ్రీనివాస్‌తో కలిసి ఆమె అర్జీలను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ సిఎంవో నుంచి అందిన అర్జీలను ఆయా శాఖల అధికారులు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అనంతరం ఈ నెల 15న సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన మెప్మా, డ్వామా, ఏపీఎంఐపీ శాఖ అధికారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో జ్యోతిబసు, హౌసింగ్, డీఆర్డీఏ పీడీలు ప్రసాదు, విజయలక్ష్మి, డీఎస్‌వో చంద్రముని, ల్యాండ్ అండ్ సర్వే శాఖ ఏడీ పవన్‌కుమార్, సీపీవో శేషశ్రీ, డీఈవో రేణుక, జిల్లా ఉపాధి, వ్యవసాయ, అటవి, ఉద్యానశాఖ అధికారులు దుర్గాబాయి, నాగేశ్వరరావు, హిమ శైలజ, ఈ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇమామ్, మౌజిన్ల జీతాలను విడుదల చేయాలి

పెండింగ్ లో ఉన్న ఇమామ్, మౌజిన్ల జీతాలను విడుదల చేయాలని కోరుతూ మసీద్ ముతవల్లిస్ వెల్ఫేర్ అసోసియేషన్, గుంటూరు ఆధ్వర్యంలో అర్జీ అందజేశారు. ప్రతి నెల గ్రాంట్ విడుదలయ్యే విధంగా లేదా కనీసం మూడు నెలలకు ఒకసారి జమ అయ్యేలా ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు హాజీ సయ్యద్, మీరా అబ్దుల్లా ఉన్నారు.

రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో అర్జీ అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో బి.సుబ్బారావు, బి.కైలాషు, ఏ సాంబశివరావు ఉన్నారు. అంతకుమందు కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు.

సామాజిక పెన్షన్ల తొలగింపు దుర్మార్గం

గత ప్రభుత్వంలో నకిలీ సర్టిఫికెట్లు జారీ చేశారంటూ దివ్యాంగులకు పెన్షన్ల తొలగింపు చేయటం దుర్మార్గమని వైసీపీ జిల్లా దివ్యాంగ విభాగపు అధ్యక్షుడు బి అగస్టీన్ ఆరోపించారు. పెన్షన్లను పునరుద్ధరించాలని కోరుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన అర్జీ అందజేశారు.

పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం ప్రకటించాలని సీపీఎం ఆధ్వర్యంలో మేడికొండూరు మండలం, ఆ గ్రామ రైతులు అర్జీ అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో పాశం రామారావు, రైతులు తదితరులు ఉన్నారు.

లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి

కేంద్ర ప్రభుత్వం అక్రమంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని కోరుతూ ఏపీ మెడికల్ సేల్స్ అండ్ రిప్రజెంటేటివ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అర్జీ అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సలీం తదితరులు ఉన్నారు.

సదరం సర్టిఫికెట్ల పరిశీలన పారదర్శకంగా జరగాలి

ప్రభుత్వం చేపట్టిన సదరం సర్టిఫికెట్ల పరిశీలన పారదర్శకంగా జరగాలని గుంటూరు కల్చరల్ స్పోర్ట్స్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్, వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో దివ్యాంగులు అర్జీ అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో గాలి ముట్టి కిరణ్, బందారు దుర్గారావు, అక్కరావు తదితరులు ఉన్నారు.

భూగర్భ నీటిని పెంపొందించాలి : కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో భూగర్భ నీటిని పెంపొందించేందుకు జలవనరులు, గ్రామీణ నీటిపారుదల, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ శాఖలను సమన్వయం చేసుకుంటూ ఇతర శాఖల అధికారులు కార్యచరణ ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ నాగలక్ష్మి సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజతో కలసి భూగర్భ జలవనరుల పరిరక్షణ, ఈపీటీఎస్, స్వమిత్వ, ప్రధాన మంత్రి అవాస్ యోజన తదితర కార్యక్రమాలపై జిల్లా, మున్సిపల్ కమిషనర్లు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ జలవనరుల పరిరక్షణకు చెరువులు నింపుకోవటం, వర్షపు నీటి ఇంకుడు గుంతల ఏర్పాటు, మొక్కలు పెంపకం తదితర కార్యక్రమాలను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డులను ఈపీటీఎస్ పోర్టల్‌లో అప్లోడ్ చేసే ప్రక్రియను అన్ని శాఖల అధికారులు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి చర్యలు తీసుకోవాలన్నారు. మండల పరిధి కార్యాలయాల్లో ప్రతిరోజు కనీసం 300 ఫైల్స్ అప్లోడ్ చేయాలన్నారు. జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి అయ్యేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పకడ్బందీ ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.

ఘనంగా బీపీ మండల్ జయంతి

గుంటూరు (విద్య) ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక అమరావతి రోడ్‌లోని బీపీ మండల్ విగ్రహం వద్ద సోమవారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీపీ మండల్ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సేన అధ్యక్షుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్ కోసం బీపీ మండల్ ఎన్నో పోరాటాలు చేశారని ఆయన స్ఫూర్తితో ప్రభుత్వాలు కార్యాచరణలు సిద్ధం చేశాయన్నారు. ఈ సందర్భంగా బీపీ మండల్ విగ్రహానికి పూలమాలవేసి సంఘం నాయకులు నివాళులర్పించారు కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు పీవీ రమణయ్య, సత్యనారాయణ కోటేశ్వరరావు ఉగ్గం సాంబశివరావు డీ కళ్యాణ్ రమేష్, మేకల సుబ్బారావు పాల్గొన్నారు

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గుంటూరు, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): విద్యుత్ లైన్‌ల నిర్వహణలో భాగంగా మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డిప్యూటీ ఈఈ వీహెచ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. యాదవ హైస్కూల్, ఆల్లీనగర్, సత్యనారాయణ స్వామి ఆలయం, కృష్ణుడి కళ్యాణ మండపం, యాదవుల బజార్, బాలాజీనగర్ ఏడో లైను నుంచి 11వ లైను వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

చవితి మండపాలకు ఉచిత విద్యుత్‌పై హర్షం

గుంటూరు, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): హిందువుల మనోభావాలను గౌరవిస్తూ వినాయక చవితి మండపాలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ సరఫరా చేసేలా నిర్ణయం తీసుకోవటంపై హిందూ దేవాలయాల ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు దర్శనపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. వినాయక చవితితో పాటు రాబోయే దసరా పందిళ్ళకు కూడా ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పటం సంతోషదాయకమన్నారు. ఈ పథకానికి శ్రీకారం చుట్టిన మంత్రి నారా లోకేశ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

వాహన పన్నులను సకాలంలో చెల్లించాలి

గుంటూరు(తూర్పు), ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు, జరిమానాలు సకాలంలో చెల్లించాలని వాహనదారులను డీటీసీ సీతారామారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వాటిని సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వాహన యజమానులు బకాయిలు, జరిమానాలు చెల్లించాలన్నారు.

జనసేన నాయకుడు నా భార్యను బెదిరించి తీసుకెళ్లిపోయాడు

ఎస్పీ కార్యాలయంలో ఇద్దరు చిన్నారులతో భర్త ఫిర్యాదు

గుంటూరు, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : స్వర్ణ భారత్‌నగర్‌కు చెందిన జనసేన నాయకుడు ఊరే గణేష్ అలియాస్ ఘని అనే వ్యక్తి తన భార్యను బెదిరించి ట్రాప్ చేసి తీసుకువెళ్లాడని స్వర్ణభారతినగర్ 11వ లైన్‌కి చెందిన కూర మహేష్ ఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. 2016లో తనకు రమాదేవితో వివాహం జరిగిందని, తమకు నవనీత (8), నాగ శివ సాయి(5) సంతానం ఉన్నారన్నారు. తనను, పిల్లలను చంపుతానని బెదిరించి తన భార్యను ట్రాప్ చేసి తీసుకెళ్లిన ఘనిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని, తన భార్యను తనకు అప్పగించాలని, ఘని నుంచి తమ కుటుంబానికి ప్రాణ రక్షణ కల్పించాలని బాధితుడు మహేష్ ఎస్పీ కార్యాలయంలో ఇచ్చిన ఫిర్యాదులో వేడుకున్నాడు.

అసాంఘిక శక్తుల సమాచారం ఇవ్వండి

గుంటూరు, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : స్థానిక నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కేవీపీ కాలనీలో వెస్ట్ డీఎస్పీ కే అరవింద్ ఆధ్వర్యంలో సోమవారం పోలీస్ అధికారులు, సిబ్బంది ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీతో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది కాలిబాటన కాలనీలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం స్థానికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వారికి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా గంజాయి అక్రమ రవాణా, విక్రయం, సేవించే వారి వివరాలను, అదేవిధంగా దొంగతనాలు, ఇతర నేరాలకు పాల్పడే వారి సమాచారాన్ని తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

నూతన ఆవిష్కరణలకు యువత నాంది పలకాలి

గుంటూరు విద్య ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో "యురేకా ఆర్వీఆర్ జేసీ" పోటీలు సోమవారం నిర్వహించారు. ఐటీ రంగ నిపుణులు పవన్‌కుమార్ రాయవరపు మాట్లాడుతూ భారతదేశాన్ని ఆవిష్కరణ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. త్వరలో ఐఐటీ ముంబాయిలో జరగనున్న నేషనల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ చాలెంజ్ పోటీలకు విద్యార్థులను సిద్ధం చేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్‌అండ్‌డీ డైరెక్టర్ డాక్టర్. కే రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్. ఎన్వీ శ్రీనివాసరావు, ఐటీబీఐ ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ ఎంవీపీ చంద్ర శేఖర రావు, డాక్టర్ ఆర్ హఫీజ్ బాషా, కళాశాల ఈడీ సెల్ కన్వీనర్ డాక్టర్ సజ్జా రాధికా, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ నిరులాలో యురేకా చాలెంజింగ్ పోటీలు

గుంటూరు (విద్య) ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక పలకలూరులోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఐఐటీ ముంబై ఆధ్వర్యంలో యురేకా చాలెంజింగ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాతూరి రాధిక తెలిపారు. విద్యార్థినిల్లో నైపుణ్యాలు పెంపొందించడం తోపాటు వారిని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదియడమే లక్ష్యంగా పోటీలు జరుగుతున్నాయని వివరించారు. ఈ తొలి విడత పోటీలో గుంటూరు పరిసర ప్రాంతాల నుంచి సుమారు 80 మంది ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా ఈషా గ్రామోత్సవం

గుంటూరు (తూర్పు), ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): సద్గురువు మార్గ నిర్దేశంలో ఈషా ఫౌండేషన్ నిర్వహిస్తున్న గ్రామోత్సవం క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా ఉందని కళ్ళం హరినాథ్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కళ్లం మోహన్ అన్నారు. కళాశాల ప్రాంగణంలో ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన 17వ ఈశా గ్రామోత్సవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇటువంటి ఉత్సవాలతో గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. ఫౌండేషన్ వలంటీర్ సాంబశివరావు మాట్లాడుతూ పోటీలలో ఉమ్మడి జిల్లాల నుంచి 33 జట్లు పాల్గొన్నాయన్నారు. విజేతలు రాష్ట్రస్థాయిలో విజయవాడలో జరిగే పోటీలలో పాల్గొంటారని, రాష్ట్రస్థాయిలో గెలుపొందిన వారు సెప్టెంబరు 21, 22న కోయంబత్తూర్ ఈషా ఫౌండేషన్ లో నిర్వహించే ఫైనల్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఈషా ఫౌండేషన్ వాలంటీర్లు సుధాకరరావు, గంగాధర్‌రావు, జగదీష్, మధురిక, కృష్ణకుమారి, దేవి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీఎన్ కాలనీలో స్థల వ్యవహారం వివాదాస్పదం

గుంటూరు, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : ఎస్వీఎన్ కాలనీ మెయిన్ రోడ్డులో కోట్ల ఖరీదైన స్థల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. స్థలం యజమానికి, అందులోని షాపుల్లో అద్దెకుంటున్న అద్దెదారులకు మధ్య వివాదం ముదిరింది. ఇరు వర్గాలు సోమవారం ఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించాయి. అయితే ఆయా షాపుల్లో అద్దెకు ఉంటున్న వారు తమకు కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నట్లు చెప్పుకుంటున్నారని అయితే తమకు ఎటువంటి కోర్టు ఉత్తర్వులు అందలేదని స్థల యజమాని భూమిక పేర్కొన్నారు. ఇదిలా వుండగా, తమకు ఈ ఏడాది నవంబరు 20వ తేదీ వరకు కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ తమను బలవంతంగా ఖాళీ చేయించేందుకు భూమిక అసాంఘిక శక్తులతో చేతులు కలిపి తమను బెదిరింపులకు పాల్పడుతుందని బాధితులు వాపోయారు. తమ షాపుల ముందు ఉన్న రేకులు కూల్చివేశారని, అంతేగాక షాపులను కూల్చేస్తామంటున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.

వ్యవసాయ శాఖ దాడులు

రూ.3.68 కోట్ల పురుగుమందుల అమ్మకాల నిలిపివేత

గుంటూరు సిటీ, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): అసలు ఆ పురుగు మందులకు ఏ విధమైన అనుమతి లేదు.. కొన్నేమో కాలం చెల్లినవి.. కొన్నేమో ప్రభుత్వం నిషేధించినవి.. పోనీ షాపులకేమైనా సరైన అనుమతులు ఉన్నాయా అంటే.. అదీ లేదు. మరి ఇన్నేళ్లుగా వేల కోట్ల రూపాయల వ్యాపారం ఎలా చేస్తున్నారో అర్థం కావటం లేదు. ఏమీ లేకపోయినా దర్జాగా వ్యాపారం చేస్తున్న బడా వ్యాపారుల దందా వ్యవసాయశాఖ తనిఖీలలో గుట్టురట్టు అయ్యింది. గుంటూరు పట్టణంలోని పురుగు మందుల కంపెనీలను, డిస్ట్రిబ్యూటర్ షాపులను, గోడౌన్స్‌ను, డీలర్స్ దుకాణాలను వ్యవసాయశాఖ అధికారులు సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి అయితా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్రంలో నిషేధం ఉన్న కలుపు మందును దిగుమతి చేసుకుంటూ పట్టుబడిన శబరి క్రాప్ కేర్ సైన్స్ ప్రయివేట్ లిమిటెడ్‌లో తొలుత తనిఖీలు నిర్వహించారు. అక్కడ రూ.1,45,61,542 విలువ చేసే 28,744 లీటర్ల పురుగు మందుల అమ్మకాలు నిలిపి వేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆటోనగరలోని దర్శాజ్ క్రాప్ గార్డ్, సుమిటోమో కెమికల్స్ ఇండియా, యునైటెడ్ పెస్టిసైడ్స్ రాయిపూర్, గోరంట్లలోని హిందూస్తాన్ ఆగ్రో ఇన్‌సెక్టిసైడ్స్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ. 2.22 కోట్లు విలువ చేసే 62,418 లీటర్ల పురుగు మందుల అమ్మకాలు నిలిపి వేశారు. చాలా మంది వ్యాపారులు సరైన అనుమతి, పత్రాలు లేకుండానే పురుగు మందుల అమ్మకాలు జరిపినట్లు అధికారులు గుర్తించారు. ఈ దాడుల్లో డీడీఏ జీ లక్ష్మణకుమార్, ఏడీఏలు జీ కల్యాణ్ కుమార్, సురేష్‌న్, శశిధర్ రెడ్డి, గుంటూరు ఏడీఏ ఎస్ మోహన్ రావు, ఏఓలు కే వెంకటరావు, సుజాత, కిషోర్ పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న మేయర్ రవీంద్ర, ఎమ్మెల్యే గళ్లా మాధవి తదితరులు

అభివృద్ధికి చిరునామాగా గుంటూరు పశ్చిమ

● రూ.3.40 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన మేయర్, ఎమ్మెల్యే

గుంటూరు, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తామని ఎమ్మెల్యే గళ్లా మాధవి అన్నారు. నియోజకవర్గంలోని 35వ డివిజన్‌లో సుమారు 3.40 కోట్ల రూపాయల విలువైన సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణ పనులకు సోమవారం మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ . గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి దిశగా ఈ కార్యక్రమాలలో ఒక కీలక ముందడుగవుతుందన్నారు. పనుల నాణ్యత విషయంలో కాంట్రాక్టర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకూడదన్నారు. మేయర్ నాని మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా నగరంలోని అన్ని ప్రాంతాలను సమగ్ర అభివృద్ధివైపు తీసుకువెళతామని చెప్పారు. గతంలో కూడా రోడ్లు, డ్రెయిన్లు, శానిటేషన్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలే ప్రజలకు అత్యంత అవసరమని, వాటి కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ పులి శ్రీనివాసులు, కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నిర్మాణ కార్మికుడి మృతదేహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే నసీర్

నిర్మాణ కార్మికుల సమస్యలు అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్తా..

● కార్మికుడికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ హామీ ఇచ్చారు. పాత గుంటూరుకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు వేజండ్ల కోదండ రామయ్య మృతి చెందడంతో సోమవారం ఎమ్మెల్యే నసీర్ ఆయన స్వగృహానికి వెళ్లి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి కార్మికుడు సంక్షేమ బోర్డులో రిజిస్టర్ చేయించుకోవాలని సూచించారు.

డీఎస్సీతో నిరుద్యోగుల కల సాకారం

కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట ప్రకారం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించడం నిరుద్యోగులకు కలలు సాకారం చేయడమేనని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ విజయవంతం అమలు చేసిన సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇక ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని మంత్రి లోకేశ్ చెప్పడం దేశ చరిత్రలోనే ఏపీని విద్యా రంగంలో సముచిత స్థానంలో నిలబెడుతుందని పేర్కొన్నారు.

కుప్పానికి కృష్ణమ్మ.. సీఎం బాబు ఘనతే! : మన్నవ

గుంటూరు, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): 'కుప్పం నేలను కృష్ణమ్మతో తడిపిన ఘన సీఎం చంద్రబాబుకే దక్కుతుందని ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ అన్నారు. గుంటూరులోని తన కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కుప్పంలో కృష్ణా జలాలు పారడంతో, పల్లెల్లో సంతోషాలు విరబూశాయని, యువకులు, మహిళలు, చిన్నారులు, వృద్ధులు కృష్ణా జలాల్లో తడిసి ముద్దయ్యారని, తమ ఊళ్లను పలకరిస్తూ పారుతున్న కృష్ణాజలాలకు కాలువల వెంట రైతులు మేళతాళాలతో స్వాగతం పలికారన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి కుప్పాని కృష్ణమ్మని రప్పించిన అపర భగిరథుడు కుప్పం ఎమ్మెల్యే, సీఎం చంద్రబాబునాయుడు అని ఆయన కొనియాడారు.

టిడ్కో గృహాల్లో పారిశుధ్యానికి ప్రాధాన్యం ఇవ్వండి

● మేయర్ కోవెలపూడి రవీంద్ర


సమావేశంలో ప్రసంగిస్తున్న మేయర్ రవీంద్ర, ఎమ్మెల్యేలు, కమిషనర్

గుంటూరుకార్పొరేషన్,ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని టిడ్కో గృహ సముదాయాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవాలని మేయర్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఎమ్మెల్యేలు మహమ్మద్ నసీర్, బూర్ల రామాంజనేయులు మేయర్ చాంబర్‌లో మేయర్‌తో సమావేశమాయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ టిట్కో ఇళ్ళ వద్ద పారిశుధ్య లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా ఇళ్ళు మంజూరయ్యి కూడా చాలా మంది వాటిలో గృహప్రవేశం చేయలేదన్నారు. అలాంటి ఇళ్లను గుర్తించి కార్పొరేషన్ స్వాధీనం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో కమిషనర్ శ్రీనివాసులు, టిడ్కో ఎస్ఈ ఉమామహేశ్వర శాస్త్రి, ఇంచార్జ్ పీఓ రామారావు, టిట్కో ఏఈలు వేణు, సుహాస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



రూ. 15 వేలు దాటిన మిర్చి ధర

● మరింత పెరిగే అవకాశాలు

గుంటూరు, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మిర్చి ధర క్రమంగా పెరు గుతోన్నది. కొత్త పంట మార్కెట్‌కు రావడానికి మరికొన్ని నెలల సమయం పట్టే అవకాశం ఉండటంతో ధర పెరుగుతున్నట్లు వ్యాపా రులు విశ్లేషిస్తున్నారు. మే నెలకు ముందు వరకు క్వింటాల్ రూ. 10 వేల నుంచి రూ. 13 వేల మధ్యనే ఉన్న మేలి మి రకాల మిరపకా యలు నేడు క్వింటాల్‌కు రూ. 2 వేలకు పైగా పెరిగాయి. సోమవారం గుంటూరు వ్యవ సాయ మార్కెట్ కమిటీలో మిర్చికి క్వింటాల్ ధర రూ. 15,200 వరకు లభించింది. రోజుకు 50 వేల టిక్కీల వరకు అమ్మకాలకు డిమాండ్ ఉండటంతో మరికొద్ది రోజుల్లో ధర మరింత పెరగొచ్చని అంచనా వేస్తున్నారు. దేశ వ్యాప్తంగా మిర్చి మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితులు కారణంగా ట్రేడర్లు గుంటూరు మిర్చి మార్కెట్ వైపు చూస్తున్నారు. ఒకవైపు చైనాకు ఎగుమతులు, మరోవైపు ఈశాన్య రాష్ట్రాలు, బంగ్లాదేశ్‌కు క్రమం తప్ప కుండా మిర్చి లోడ్‌లు వెళుతుండటంతో డిమాండ్ స్థిరం గా కొనసాగుతున్నది. గతంలో మిర్చి లారీల సం ఘం సిండికేట్ కా రణంగా ఒక లోడింగ్ చేయాలంటే రూ. 40 వేలు అదనంగా ఖర్చు అ య్యేది. సీఎం ఆదే శాలతో ఇప్పుడు అది లేకపోవడంతో వ్యాపారస్థులు కూడా పోటీ పడి ధర పెంచుతున్నారు. దీంతో మార్కెట్ ఈ వారం ప్రారంభ రోజునే ఆశాజనకంగా ముగిసింది. నంబరు. 341కి రూ. 15 వేలు, తేజకి రూ. 15 వేలు, ఏసీ వెరైటీ 341కి రూ. 15,200 ధర లభిం చడంతో రైతులు, స్టాకిస్టులు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు.

మైము నృత్యం ఒక అందమైన కళ

అంతర్జాతీయ కళాకారుడు మధు

ఏఎన్‌యూ, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): సంభాషణ లేకుండా చేసే మైము నృత్యం ఒక అందమైన కళ అని అంతర్జాతీయ నటుడు డాక్టర్ మధు అన్నారు. ఏఎన్‌యూ రంగస్థలం కళాశాల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మూకాభినయం (మైము) ప్రక్రియ మీద శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. మైము విద్యలో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన డాక్టర్ మధు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు ఈ మూకాభినయం ప్రాముఖ్యత, మెళకువలపై అవగాహన కల్పించారు. థియేటర్ ఆర్ట్ విభాగం ఆచార్య ఎల్‌వీ నాగభూషణరావు, నృత్య శాఖ అధ్యాపకుడు డాక్టర్ ఎం.కాశయ్య మూకాభినయ ఆవశ్యకతను తెలియజేశారు.



మైము గురించి విద్యార్థులకు తెలియజేస్తున్న అంతర్జాతీయ నటుడు మధు

శిల్పారామం.. కళా శోభితం

గుంటూరులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన శిల్పారామం జాతీయస్థాయి వస్త్ర వేదికగా మారింది. 2014 - 19కి మధ్య అప్పటి ప్రభుత్వం ప్రారంభించిన శిల్పారామం పోయిన ఐదేళ్లలో తీవ్ర నిరాదరణకు గురయింది. కూటమి ప్రభుత్వం రాకతో.. శిల్పారామం తిరిగి ప్రాణం పోసుకుంది. తాజాగా చేపట్టిన రాష్ట్రస్థాయి చేనేత మేళాతో జాతీయ స్థాయి వస్త్ర నిలయంగా నగర వాసులను ఆకట్టుకుంటోంది.

- రాష్ట్ర స్థాయి చేనేత ఉత్పత్తుల మేళా.. 'షీ'
- రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా చేనేత ఉత్పత్తులు
- యూపీ, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, కశ్మీర్, తమిళనాడు నుంచి స్టాల్స్
- సెప్టెంబరు 2 వరకు ప్రదర్శన, అమ్మకాలు



శిల్పారామంలో ఏర్పాటు చేసిన స్టాల్స్

గుంటూరు, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): భారత ప్రభుత్వ జౌళీ మంత్రిత్వ శాఖ సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ శిల్పారామం ఆర్ట్స్ క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ రాష్ట్రస్థాయి వస్త్ర ప్రదర్శనను గుంటూరులోని శిల్పారామంలో నిర్వహిస్తోంది. నగరంలోని ఆర్టీవో కార్యాలయం దగ్గర ఉన్న శిల్పారామంలో స్టేట్ హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ (షీ)- 2025 పేరుతో ఈ నెల 20న చేనేత మేళాను ప్రారంభించారు. ప్రతి రోజూ ఉదయం 11 నుంచి రాత్రి 9 గంటల వరకు జరుగుతున్న ఈ వస్త్ర ప్రదర్శనశాలకు మంచి స్పందన లభిస్తోంది. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ఇక్కడ నిర్వహిస్తున్నారు. గుంటూరు నగరం సహా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి చేనేత వస్త్ర అభిమానులు వస్తున్నారు. చేనేత ఉత్పత్తులను తీసుకుంటున్నారు.

అందుబాటులో అనేక రాష్ట్రాల చేనేత వస్త్రాలు

చేనేత వస్త్ర ప్రదర్శనలో మంగళగిరి, వెంకటగిరి జరీ, చీరాల, మచిలీపట్నం, కడప, నారాయణ్‌పేట, ఉప్పాడ, ధర్మవరం, పోచంపల్లి, కుప్పడం శిల్క్స్, పొందూరు ఖాదీ, కడప కాటన్ ప్రింటెడ్ టవల్స్, లుంగీలు వంటి తెలుగు సంప్రదాయ చేనేత, పట్టు ఉత్పత్తులకు సంబంధించి పెద్ద సంఖ్యలో స్టాళ్లు ఏర్పాటు చేశారు. వీటితోపాటు కశ్మీరి శిల్క్, ఉత్తరప్రదేశ్ బెడ్‌షీట్స్, కాటన్ బెడ్ షీట్స్, దర్రీస్, భాగల్‌పూర్ ఛాదర్, శిల్క్ షర్టింగ్, మధురై చీరలు, శంబల్‌పరి ఇక్కత్ వంటి ఎన్నో రకాలు వస్త్రాలు అందుబాటులో ఉన్నాయి.





అటో ఇటో అయితే.. జీవితాలు ఎటో!

వరద ఉధృతిలోనూ తగ్గేదే లేదు! పడవలపై గాజుల్లంక - శ్రీకాకుళం రాకపోకలు

అరవింద వారధి వద్ద కొనసాగుతున్న వరద ప్రవాహం



కొల్లూరు, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : కృష్ణా నదిలో వరద ఉధృతి కొనసాగుతోంది. అయినా గాజుల్లంక - శ్రీకాకుళం పడవలపై ప్రయాణికుల రాకపోకలు కొనసాగుతున్నాయి. కొల్లూరు మండలం గాజుల్లంక వద్ద కృష్ణా నదిలో ప్రయాణికులు కృష్ణా జిల్లా శ్రీకాకుళానికి రాకపోకలు సాగిస్తుంటారు. పడవలపై ద్విచక్ర వాహనాలు కూడా అటు వైపు తీసుకెళ్తుంటారు. ఇటీవల కృష్ణా నదికి వరద పోటెత్తడంతో కొద్ది రోజులు పడవ ప్రయాణాన్ని నిలిపివేశారు. నదిలో కొంత వరద ప్రవాహం తగ్గిందని భావించిన పడవల నిర్వాహకులు ప్రయాణికులను, వాహనాలను నది దాటిస్తున్నారు. కానీ, పడవల్లో కనీస భద్రతా ప్రమాణాలు పాటించడం లేదు. కనీసం లైఫ్ జాకెట్‌లు కూడా అందుబాటులో లేవు. ఆదివారం కృష్ణా నదిలో వరద ఉధృతి 3.90 లక్షల క్యూసెక్కులు కాగా.. సోమవారం ఉదయం 3,24,600 క్యూసెక్కులుగా ఉంది. దీనిపై తహసీల్దార్ బీ. వెంకటేశ్వర్లును వివరణ కోరగా.. వరద ప్రవాహంలో పడవల రాకపోకలను నిషేధిస్తామన్నారు. పోలీసు, మత్స్యశాఖల అధికారులకు కూడా సూచిస్తామన్నారు.



గాజుల్లంక వద్ద వరద ఉధృతిలో శ్రీకాకుళం వెళ్లేందుకు పడవ ఎక్కుతున్న ప్రయాణికులు

30, 31 తేదీల్లో ఐఎల్‌ఏ రాష్ట్ర సదస్సు

● రాష్ట్ర అధ్యక్షుడు శాంతకుమార్

గుంటూరు(లీగల్), ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి):స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి సదస్సు ఈ నెల 30, 31 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జీ శాంతకుమార్ పేర్కొన్నారు. స్థానిక అరండల్‌పేటలోని ఐఎల్‌ఏ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం సదస్సు ఆహ్వాన గోడ ప్రతులను ఆవిష్కరించి, వివరాలను వెల్లడించారు. న్యాయవాదులకు ఉచిత బీమా కార్డులు, జూనియర్ న్యాయవాదులకు ఐదేళ్ల పాటు నెలకు రూ.10 వేల స్థయిఫండ్, ఇళ్ల స్థలాలు, మరణించిన న్యాయవాదులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.4 లక్షల మ్యాచింగ్ గ్రాంట్, డెత్ బెనిఫిట్ రూ.10 లక్షలకు పెంచేందుకు రాష్ట్ర బార్ కౌన్సిల్ ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం. తదితర అంశాలపై రెండు రోజుల సదస్సులో చర్చిస్తామన్నారు. ముఖ్య అతిథిగా మధ్యప్రదేశ్ హైకోర్టు విశ్రాంత చీఫ్ జస్టిస్ సురేష్ కుమార్ కైట్, గౌరవ అతిథులుగా ఏపీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ కేసీ భాను, జస్టిస్ జి.శ్యాంప్రసాద్, డాక్టర్ ఎన్.జేసు రత్నకుమార్, జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జి బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి, పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ టీ తిరుమలన్, ఐఎల్‌ఏ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బి.కార్తీక్ నవ్యాన్, సీనియర్ న్యాయవాదులు రవివర్మ కుమార్, ఎ.సత్యప్రసాద్ ఇతర ప్రముఖులు పాల్గొని అనేక విషయాలపై చర్చిస్తారని చెప్పారు. ఐఎల్‌ఏ వ్యవస్థాపకులు శ్రీకాంత్, రాష్ట్ర నాయకులు నరసింహుడు, జిల్లా అధ్యక్షురాలు గీతవాణి, నగర అధ్యక్షుడు కాలేషా బేగ్, న్యాయవాదులు బండారు సాయిబాబు, ఆనంద్ పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ సభ్యులు

ఇదేం పంచాయితీ!

(5వ పేజీ తరువాయి)

ఆదేశించింది.

ప్రభుత్వం చెప్పింది కేవలం 5 శాతమే..

స్వర్ణ పంచాయతీ కార్యక్రమం ప్రవేశ పెట్టే సందర్భంగా పంచాయతీ కార్య దర్శులకు ప్రభుత్వం శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తే బాగుండేది అన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. కేవలం పుస్త కాలు ఇచ్చి వాటి ప్రకారం చేయాలని చెప్పడంతో.. కొందరు వాటిని వేరే రకం గా అర్థం చేసుకున్నారు. గతంలో ఉన్న జీవో ప్రకారం ఏటా పంచాయతీలు 5 శాతం పన్ను పెంచుకునే అవకాశం ఉం ది. ఆస్తి విలువను బట్టి వంద రూపా యలకు 12 పైసల నుంచి రూపాయి వరకు పన్ను విధించాలి. ఆస్తి విలువ సుమారు రూ. 2 లక్షలు ఉంటే రూ. 220 నుంచి రూ.250 వరకు ఇంటి పన్ను విధించాలి. దానికి అదనంగా లైబ్రరీ సెస్సు 8, ఫైర్ సెస్సు ఒక శాతం, క్రీడల సెస్సు 3, డ్రైయినేజీ సెస్సు, వీధి లైట్ల సెస్సు, నీటి సరఫరా సెస్సు విధించవచ్చు. అంతా కలిపినా రూ. 300 నుంచి రూ.350 వరకు ఇంటి పన్ను వస్తుంది. ప్రస్తుతం పన్ను పెంపునకు గతేడాది డిమాండ్‌ను పరిగణలోకి తీసుకు న్నారు. దాని మీద 5 శాతం పెంచుతున్నారు. స్వర్ణ పంచాయతీ పేరుతో కొందరు పంచాయతీ కార్యదర్శులు అందుకు భిన్నంగా పన్ను పెంచడంతో వందల్లో ఉన్న పన్ను రూ.వేలల్లోకి వెళ్లింది.

పెరుగుదలకు బ్రేకులు..

అసంబద్ధంగా ఇంటి పన్ను పెరిగిన చోట అసెస్మెంట్‌ల ఆన్‌లైన్ ప్రక్రియకు జిల్లా అధికారులు బ్రేకులు వేశారు. కొందరు పంచా యతీ కార్యదర్శులు జీవోను అతిక్రమించి పన్ను పెంచేశారని ఆరో పణలున్నాయి. 10 శాతం కూడా పెంచేశారని పలువురు అధికా రులు చెబుతున్నారు. అటువంటి చోట తిరిగి సమీక్ష నిర్వహించిన తర్వాత ఆన్‌లైన్ ప్రక్రియ కొనసాగుతుందని చెబుతున్నారు. ఆ ప్రక్రియ పూర్తయితేనే పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్ను వసూలు చేసే అవకాశం లేదని కొందరు చెబుతున్నారు.

తల్లిదండ్రుల ఆశా జ్యోతి



చదువుకుంటూ, కూలి పనులకెళ్తూనే డీఎస్సీ కొలువు

పెదకూరపాడు, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీలో తొలి ప్రయత్నం లోనే ఉపాధ్యాయ కొలువు సాధించింది ఆశా జ్యోతి. ఈ సాధన వెనుక పెద్ద కష్టమే ఉంది. పెదకూరపాడు మండలంలోని జలాలపురం ఆమె స్వగ్రా మం. తల్లిదండ్రులు మన్నవ చిన్నప్ప, లూర్దుమేరి. ముగ్గురు కుమార్తెల సం తానంలో.. ప్రథమ కుమార్తె ఆశాజ్యోతి. సైన్స్ విభాగంలో రాసిన మూడు పేప ర్లలో స్కూల్ అసిస్టెంట్ బయాలజికల్ సైన్స్‌లో 12, టీజీటీ సైన్స్‌లో 15, టీజీటీ బయాలజికల్ సైన్స్‌లో 18వ ర్యాంకులు సాధించింది. తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకుంటూ తమ ముగ్గురు కుమార్తెలను చదివిస్తున్నారు. గు రుకుల పాఠశాలలో విద్యనభ్యసించిన ఆశా జ్యోతి.. సెలవు రోజుల్లో కూలీ ప నులకు వెళ్తూ తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా నిలిచింది. తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే తాను తొలి ప్రయత్నంలోనే ఉపాధ్యాయ కొలువు సాధించిన ట్లు ఆశా జ్యోతి ఆంధ్రజ్యోతికి తెలిపింది. ఆమె ఇద్దరు చెల్లెళ్లు ఒకరు ఇంజనీరింగ్, మరొకరు ఇంటర్ చదువుతున్నారు. కష్టపడి చదవడం వల్లే ఉపాధ్యా య కొలువుకు ఎంపికయ్యావని పలువురు ఆమెను అభినందిస్తున్నారు.

ఉపాధి కూలీనే..ఉపాధ్యాయుడు

తాడికొండ, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో కూలి పని చేస్తూ.. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం పొందడం అందరికి ఆదర్శనీయమని గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు పేర్కొన్నారు. తాడికొండ గ్రామంలో ఉపాధి హామీ పథకం కూలిగా పనిచేస్తూ.. డీఎస్సీలో 78.32 మార్కులు సాధించిన సూర్య ప్రకాష్‌ను సన్మానించారు. రాజారావు మాట్లాడుతూ అనారోగ్యంతో తండ్రి మరణించినా, వృద్ధాప్యంలో ఉన్న తల్లిని పోషించుకుంటూ డీఎస్సీ సెలక్షన్‌లో సూర్య ప్రకాష్ డీఎస్సీలో మంచి మార్కులు సాధించడం అభినందనీయమన్నారు.



సూర్య ప్రకాష్‌ను అభినందిస్తున్న గెజిటెడ్ అధికారులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజారావు

ప్రభుత్వాసుపత్రుల్లో.. ఆన్‌లైన్ ఓపీ

- ముందుగా ఏరియా వైద్యశాలల్లో
- భవిష్యత్‌లో ప్రిస్కిప్షన్, ల్యాబ్ రిపోర్టులు ఆన్‌లైన్‌లో



ఏరియా వైద్యశాలకు వచ్చిన రోగులు



ఏరియా ఆస్పత్రి సత్తెనపల్లి

సత్తెనపల్లి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లాలోని ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆన్‌లైన్ విధానం తీసుకు వస్తున్నారు. దీనికి సం బంధించి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. భవిష్యత్‌లో కార్పొరేట్ స్థాయిలో ప్రిస్కిప్షన్, లేబ్ రిపోర్టు ఇతర వివరాలన్నీ ఆన్‌లైన్‌లో జారీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. ఆన్‌లైన్ విధానం కోసం సెకండరీ హెల్త్ డైరెక్టరేట్ నుంచి ఏరియా వైద్యశాలకు కంప్యూటర్లు కూడా కేటాయించింది. రోగుల ఆరోగ్య స్థితి గతులను ఆన్‌లైన్ విధానంలో ట్రాక్ చేసేందుకు ఈ నూతన విధానం అమల్లోకి తీసుకు వచ్చారు. ఆస్పత్రికి వచ్చిన రోగులను అభ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేస్తారు. ఆసుపత్రికి వచ్చినవారందరూ ముందుగా ఓపీ చీటి తీసుకోవాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో రోగి వ్యక్తి గత సమాచారం, ఫోన్ నెంబరు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే వెంటనే ఓటీపీ వస్తుంది. ఈ ఓటీపీని నమోదు చేస్తే రిజిస్ట్రేషన్ నెంబరు జనరేట్ అవుతుంది. వైద్యాధికారి రిజిస్ట్రేషన్ నెంబరు కంప్యూటర్‌లో నమోదు చేసి రోగిని పరీక్షించి ఆన్‌లైన్‌లో మందుల వివరాలు నమోదు చేస్తారు. ఈ మందుల వివరాలు ఫార్మాసిస్ట్‌కు వెళ్తాయి. రోగి రిజిస్ట్రేషన్ నెంబరు ఆధారంగా ఫార్మాసిస్టు వైద్యాధికారి సూచించిన మందులు అందజేశారు. అలాగే రక్త పరీక్షలు, ఇతర పరీక్షలు ఉన్న రిజిస్ట్రేషన్ నెంబరు ఆధారంగానే ఆన్‌లైన్ విధానం ద్వారా రిపోర్టులు రోగి ఎప్పుడు ఆస్పత్రికి వచ్చినా, ముందు వైద్యుల నుంచి పొందిన చికిత్స, మందుల ప్రిస్కిప్షన్, ల్యాబ్ రిపోర్టులు ఆన్‌లైన్‌లో కన్పిస్తాయి. దీంతో రోగికి చికిత్స అందించటం సులభమవుతుంది. రోగి తన వెంట ఓపీ చీటి, రిపోర్టులు తీసుకొని వెళ్ళాల్సిన అవసరం ఉండదు. రోగి ప్రిస్కిప్షన్, ల్యాబ్ రిపోర్టులు, రిజిస్ట్రేషన్ నెంబరు ఆధారంగా హార్డ్ కాపీలు తీసుకోవచ్చు. ఈ ఆన్‌లైన్ విధానం మరి కొద్ది నెలల్లో పూర్తి స్థాయిలో రోగులకు అందుబాటులోకి వస్తుందని వైద్యులు చెపుతున్నారు. ప్రస్తుతం ఓపీకి మాత్రమే ఆన్‌లైన్ విధానం అమలు చేస్తున్నారు. ఇది అమలులోకి వస్తే ఏరియా ఆసుపత్రులకు చికిత్స కోసం వచ్చే రోగులు ఫోన్ కచ్చితంగా తీసుకు రావాల్సిందే.

పట్టువదలని విక్రమార్కుడు.. జాన్ డేనియల్

● 17 ఏళ్లు, ఐదవ ప్రయత్నంలో ఉపాధ్యాయ ఉద్యోగం



జాన్ డేనియల్‌ను సత్కరిస్తున్న ఏఈఎల్‌సీ చర్చి యాజమాన్యం

క్రోసూరు, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): క్రోసూరుకు చెందిన కంభంపాటి జాన్ డేనియల్ పట్టువదలని విక్రమార్కుడిలా సుమారు 17 సంవత్సరాల నుంచి ఉపాధ్యాయ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తూనే ఉన్నాడు. మెగా డీఎస్సీలో ఎట్టకేలకు విజయం సాధించాడు. 2008 డీఎస్సీ నుంచి వరుసగా 2012, 2014, 2018లో డేనియల్ వరుస ప్రయత్నాలు చేశారు. బీసీ(సీ) క్యాటగిరికి చెందిన జాన్ ఒక మార్కు, రెండు మార్కులతో అవకాశాన్ని కోల్పోతూ వచ్చినా.. ఓర్పు, సహనాన్ని కోల్పోలేదు. హిందీ స్కూల్ అసిస్టెంట్, హిందీ టీజీటీ పోస్టులు రెండింటిలోనూ విజయం సాధించినట్లు తెలిపారు. ఆయనతో పాటు ప్రయత్నించి ఇప్పటికే ఉద్యోగం పొందిన ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. క్రోసూరులోని ఏఈఎల్‌సీ చర్చి యాజమాన్యం సోమవారం ఆయనను ఘనంగా సత్కరించింది. ఉద్యోగం సాధించిన మరొక అభ్యర్థి శామ్యూల్ మోరీస్‌ను కూడా సన్మానించారు. వీరి ఉద్యోగ జీవితం సంతోషంగా సమర్థంగా జరగాలని చర్చి పాస్టర్ మాచర్ల సుందరరావు ఆకాంక్షించారు.

గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు

ఎరువుల దుకాణాల్లో మెట్రాలజీ విభాగం అధికారుల సోదాలు

కాకుమాను, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): కాకుమానులో ఎరువులు, పురుగుమందులు దుకాణాల్లో సోమవారం మెట్రాలజీ విభాగం అధికారులు సోదాలు నిర్వహించారు. దుకాణాల్లో కాటాలను తచేశారు. ఎరువులను కొనుగోలు చేసే ప్రతి రైతు తూకం చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మెట్రాలజీ విభాగం అధికారులు, ఎరువులు, పురుగుమందుల దుకాణ యజమానులు పాల్గొన్నారు.



ఎరువుల పంపిణీని పరిశీలిస్తున్న ఏవో సునీత

ఎరువుల కొరత లేదు: ఏవో

వట్టిచెరుకూరు, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్త గ్రామా ల్లో రైతు సేవాకేంద్రాలు, జీడీసీఎంఎస్ కేంద్రంలో రైతులకు అవసరమై న డీఏపీ, యూరియా అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎరువుల కోసం ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి చందోలు సునీత రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని అనంతవర ప్పాడు, గారపాడు, సౌపాడు, కారెంపూడిపాడు, జీడీసీఎంఎస్‌లో ఎరువుల పంపిణీని స్వయంగా పరిశీలించారు.

రైతులకు సేవలందించండి

మండలంలోని చింతపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన చైర్ పర్సన్, పర్సన్‌ల ప్రమాణ స్వీకారం సోమవారం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే బూర్ల, నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త కొర్రపాటి నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రమాణ స్వీకారాల అనంతరం నూతనపాలక వర్గానికి దిశ, నిర్దేశం చేశారు. చింతపల్లిపాడు పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా అత్తోట బాలకృష్ణ, పర్సన్స్‌గా ఎడ్లూరి ఏసుమరియమ్మ, ఎం వెంకటేశ్వర్లు ప్రమాణం చేశారు. కార్యక్రమంలో సొసైటీ పరిధిలోని టీడీపీ నాయకులు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

వినాయకచవితి సందర్భంగా మండల గ్రామాల్లో విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సీఐ రమానాయక్, ఎస్‌ఐ బాబూరావులు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి తీసుకొనే సమయం లేదని సాకులు చెప్పవద్దని, గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో చవితిని జరుపుకునేందుకు పోలీసులు సహకారాన్ని అందిస్తామని, నిమజ్జన సమయాన్ని కచ్చితంగా దరఖాస్తులో తెలపాలన్నారు. డీజేలు, రికార్డ్ డ్యాన్స్, బాణసంచాలకు అనుమతిలేదన్నారు.

సంక్షిప్తం...

● పెదనందిపాడు: రహదారి లేక ఇబ్బందులు పడుతున్నామని రహదారి నిర్మాణం చేపట్టాలని కోరుతూ నాగులపాడు బీసీ కాలనీ వాసులు తహసీల్దార్ హేనాప్రియకు సోమవారం వినతిపత్రం అందజేశారు. వీధిదీపాలు కూడా లేక రాత్రి వేళల్లో విషసర్పాలు సంచరిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో పుసులూరు రమేష్, కాకుమాను ఏడుకొండలు, గద్దె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● విద్యార్థులకు పాఠ్యబోధన సమయాల్లో మెలకువలు పాటించాలని ఎంఈవో కేఎఫ్ కెనడీ అన్నారు. మండలంలోని పుసులూరు జడ్పీ పాఠశాలను ఎంఈవో తనిఖీచేశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను ఆరా తీశారు. ఆయన వెంట ఎంఈవో-2 జాకబ్ ఉన్నారు.

● తాడేపల్లి టౌన్: పాస్టర్లు, చర్చిలు, క్రైస్తవుల రక్షణకై ఎస్సీ ఎస్టీ చట్టం మాదిరిగానే ప్రత్యేక చట్టం రూపొందించాలని ప్రముఖ సామాజికవేత్త క్రైస్తవ నాయకుడు గోళ్ళమూడి రాజా సుందర్‌బాబు ప్రభుత్వాన్ని కోరారు. తాడేపల్లి ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర క్రైస్తవ ఐక్య కార్యాచరణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ అనవర్లపూడి శేఖర్‌కు వినతిపత్రం అందించారు.

● తాడేపల్లి(పెనుమాక): మంత్రి లోకేశ్ స్ఫూర్తిగా ఐశ్వర్య ఫౌండేషన్ చైర్మన్ శ్రీనునాయక్ ఆధ్వర్యంలో పెనుమాక ప్రభుత్వ పాఠశాలలోని 650మంది విద్యార్థులకు ఉచితంగా టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు డైరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీను నాయక్ కుమార్తె ఐశ్వర్య జ్ఞాపకార్థం వీటిని పంపిణీ చేశారన్నారు.

● తాడికొండ(లాం): రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడొచ్చని ప్రిన్సిపాల్ ఎం.చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో, బ్రహ్మకుమారీస్, రెడ్‌క్రాస్ సొసైటీ భాగస్వామ్యంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కళాశాలలో నిర్వహించిన శిబిరంలో 65 యూనిట్ల రక్తాన్ని విద్యార్థులు, అధ్యాపకులు డోనేట్ చేశారు.

● తుళ్లూరు: వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, యూకే గోల్డ్ ఎడిషన్‌లో నందమూరి బాలకృష్ణ పేరు నమోదు చేయడం సంతోషకరమని నియోజకవర్గ టీడీపీ ఆర్టీఎస్ కోఆర్డినేటర్, తుళ్లూరు మండల బాలయ్య యువసేన అధ్యక్షుడు నెలకుదిటి చందు అన్నారు. తుళ్లూరులోని కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.

● ఫిరంగిపురం: ఫిరంగిపురంలోని మూడు చెరువుల్లో కలుషిత నీటిని శుభ్రపరచి విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు అన్నారు. సోమవారం తక్కెళ్ళపాడులో జరిగిన సీపీఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచినీటి చెరువుల చుట్టూ ఫెన్సింగ్ వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మస్తాన్‌వలి, గుంటుపల్లి వెంకటేశ్వరరావు, ఆకారపు వెంకటరావు, వెంగళరెడ్డి పాల్గొన్నారు.

● హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలని చైల్డ్ ఫండ్ ఇండియా లింకు వర్కర్స్ స్కీమ్ ప్రాజెక్టు జోనల్ సూపర్‌వైజర్ బీ నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఫిరంగిపురంలోని సెయింట్ జేవీఆర్ కళాశాల నందు ఏపీ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ పర్యవేక్షణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కే మేరీ, హెచ్ఐవీ ఎయిడ్స్ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బీ జీవన్ మణిబాబు, సుదర్శన్, విద్యార్థులు పాల్గొన్నారు.

● తుళ్లూరు: ఎస్సీ, ఎస్టీలకు 200లోపు యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలుచేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం రాయపూడి విద్యుత్‌సర్కిల్ కార్యాలయంలో ఎస్ఏవో అజయ్‌కుమార్‌కు అర్జీ అందజేశారు. అనంతరం జరిగిన ప్రెస్‌మీట్‌లో జిల్లా కార్యదర్శి నేతాజీ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలుగా ఉన్న అంగన్వాడీలు, ఆశవర్కర్లు ప్రభుత్వ ఉద్యోగులనే పేరుతో 200యూనిట్ల లోపు విద్యుత్ ఉపయోగించుకున్నా బిల్లులు కట్టాలని నోటీసులు ఇవ్వడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి తదితరులు పాల్గొన్నారు.

వివాదాలకు దూరంలో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి

● లా అండ్ అర్డర్ అడిషనల్ ఎస్పీ రవికుమార్

తాడికొండ(పొన్నెకల్లు), ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): వినాయక చవితి ఉత్సవాలను వివా దాలకు తావులేకుండా జరుపుకోవాలని లా అండ్ అర్డర్ అడిషనల్ ఎస్పీ రవికూమార్ సూచించారు. సోమవా రం పొన్నెకల్లు, మోతడక గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవ కమిటీ ల సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాల ఏర్పాటు, ఊరేగింపుల నిర్వహణకు తప్పనిసరిగా పోలీసుల ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ, తాడికొండ సీఐ కే.వాసు పాల్గొన్నారు.

● మేడికొండూరు ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మేడికొండూరు మండల పోలీస్‌స్టేషన్ పరిధి లోని 18 గ్రామాల నుంచి 61 మంది దరఖాస్తు చేశారు. దరఖాస్తులను పరిశీలించి అను మతులు మంజూరు చేస్తామని, అనుమతించిన నిబంధనల ప్రకారం మండపాల్లో పూజలు నిర్వహించుకోవాలని సీఐ నాగూర్ మీరా సాహెబ్ విజ్ఞప్తి చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ రవికుమార్

ప్రత్తిపాడులోనే ఎకనామిక్ జోన్

● ఎమ్మెల్యే రామాంజేయులు

ప్రత్తిపాడు, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో అనువైన ప్రాంతమని ఇక్కడికి ఎకనామిక్ జోన్ వచ్చి తీరుతుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు స్పష్టం చేశారు. సోమవారం ప్రత్తిపాడులోని పరమేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన దండేశ్వరస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ మల్లంపాటి చంద్రశేఖర్, శ్రీ వేణుగోపాల సీతారామస్వామి దేవాలయం కమిటీ చైర్మన్‌గా బందం కృష్ణమోహన్, బాపతు చెన్నారెడ్డి ధర్మసత్రం చైర్మన్‌గా అంకాళం కోటేశ్వరరావులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తమల్లాయపాలెం వద్ద వక్ఫ్‌బోర్డు భూమిని ఇవ్వడానికి ముస్లింలు ముందుకు వచ్చారన్నారు. అలాగే ప్రత్తిపాడు ప్రధాన రహదారి 4 లైన్ల విస్తరణ పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయన్నారు.

ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

కాకుమాను: మండలంలోని కొమ్మూరు అగస్త్యేశ్వర స్వామి ఆలయ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం సోమవారం జరిగింది. కమిటీ అధ్యక్షుడిగా పావులూరి సాం బశివరావు, ట్రస్టుబోర్డు మెంబర్‌లతో ఆలయ కార్యనిర్వహణ అధికారి నారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రామాంజనేయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో కొల్లా వీరయ్యచౌదరి, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ నువ్వుల సునీల్‌చౌదరి, రాష్ట్ర తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు, శివరామప్రసాద్, కుర్రి సుబ్బారెడ్డి, చెన్నుబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

29న జరిగే స్త్రీ శక్తిని ర్యాలీని జయప్రదం చేయాలి

గుంటూరు(తూర్పు), ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): గుంటూరు, విద్యానగర్, క్యాంపు కార్యాలయంలో జరిగిన మహిళా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 29న ప్రత్తిపాడులో స్త్రీశక్తి పేరుతో మహిళలతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ ర్యాలీలో నియోజకవర్గ మహిళలు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పారిశుధ్య నిర్వహణకు సహకరించాలి

మంగళగిరి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి నగరంలో మెరు గైన పారిశుధ్య నిర్వహణకు ప్రజలంతా సహకరించాలని ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా కోరారు. నగరపాలక సంస్థ అధికారులతో కలిసి సోమవారం ఆయన ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించారు. కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానాలు విధించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీనివాస రావు, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, అసిస్టెంట్ కమిషనర్ పట్లూరి శ్రీనివాసరావు, ఉద్యానశాఖ అధికారి రామారావు, డీఈఈ రాము, ఏఈ ప్రవీణ్‌పాల్గొన్నారు.

29న జాబ్ మేళా

తుళ్లూరు, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏపీ సీఆర్డీఏ సౌజన్యంతో ఆగస్టు 29న ఉదయం 10 గంటల నుంచి తుళ్లూరులోని నాక్ ఆర్డీఏ స్కిల్‌హబ్ కేంద్రంలో జాబ్‌మేళా నిర్వహించనున్నారు. జాబ్‌మేళాలో సెన్స్ సెమికండక్టర్ ఐటీ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్, బీఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్ ఇండియా లిమిటెడ్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కో. లిమిటెడ్, భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, సంతోష్ ఆటోమోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు పాల్గొంటున్నాయి. వివరాలకు శంకర్ 9848424207, శ్రీకర్ 9963425999 నెంబర్లను సంప్రదించాలి. పాల్గొనేవారు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు నైపుణ్యం పోర్టల్లో నమోదు చేసుకోవాలని కమిషనర్ కార్యాలయం పేర్కొంది.

నేడు మండల సర్వసభ్య సమావేశం

పెదనందిపాడు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉదయం 11గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లక్ష్మీదేవి సోమవారం తెలిపారు. సమావేశానికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తగు నివేదికలతో హాజరవ్వాలని తెలిపారు.

బాలిక ఆచూకీ లభ్యం

● యువకుడిపై పోక్సో కేసు

పెదనందిపాడు, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): ఈనెల 20న అదృశ్యమైన బాలిక ఆచూకీ లభ్యమైనట్లు ఎస్‌ఐ అద్దంకి మధుపవన్ తెలిపారు. బాలికను బుధవారం తల్లిదండ్రులకు అప్పగించారు. మండలానికి చెందిన బాలిక(14)ను ఒంగోలుకు చెందిన ఈసా గోపాలకృష్ణ కిడ్నాప్ చేసి తీసుకెళ్లినట్లు గుర్తించారు. అతడిని ఒంగోలులో అదుపులోకి తీసుకుని పెదనందిపాడు పోలీసుస్టేషన్‌కు తరలించారు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్‌ఐ తెలిపారు.

శ్మశానవాటికల సర్వే



సర్వేలో పాల్గొన్న టీడీపీ నాయకులు, లోకేశ్ కార్యాలయ బృందం

దుగ్గిరాల, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): దుగ్గిరాలలోని హిందూ, ముస్లిం, క్రిస్టియన్ శ్మశానవాటికల అభివృద్ధిలో భాగంగా ఆయా మతపెద్దలు, టీడీపీ నాయకులతో కలిసి సోమవారం సర్వే నిర్వహిం చారు. మంత్రి నారా లోకేశ్ కార్యాలయం నుంచి వచ్చిన సర్వే బృందం దుగ్గిరాలలోని ఐదు శ్మశానవాటికలు, ముస్లిం ఈద్గాలు, క్రిస్టియన్ శ్మశానవాటికల్లో నిర్వహించనున్న అభివృద్ధి కార్యక్రమాలపై మతపెద్ద లు, దోస్త్ స్వచ్ఛందసంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులతో చర్చించి ప్రస్తుత స్థితిగతులను నమోదు చేసుకున్నారు. దోస్త్ అధ్యక్షుడు మిక్కి లినేని గాంధీ, టీడీపీ నాయకులు గూడూరు వెంకట్రావు, గద్దె వాసు, పర్వతనేని హర్షవర్ధన్, జానీ, అయూబ్ పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ప్రత్యేకపూజలు

వట్టిచెరుకూరు, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లేమల్లెపాడు, చేబ్రోలు గ్రామాల మధ్య ప్రతిష్ఠించిన అభయాంజనేయస్వామి విగ్రహానికి 16 రోజుల పండుగ జరిపారు. ఈ సందర్భంగా వేద పండితులు, పూజారి డాక్టర్ రమణకుమార్ తదితరులు ఉదయం నుంచి స్వామికి ప్రత్యేక అభిషేకాలు, హోమాలు నిర్వహించగా స్థానిక మహిళలు హనుమాన్ చాలీసా పారాయణాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు.



హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్న గ్రామస్తులు

పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

● రైతు సంఘ నేతలు, రైతులు ● తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన



తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించిన రైతు సంఘ నేతలు, రైతులు

పెదనందిపాడు, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కొల్లా రాజ మోహనరావు అన్నారు. పొగాకు రైతుల సమస్యల పరిష్కారం కోసం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. రాష్ట్రంలోనే అత్యధిక శాతం పెదనందిపాడు మండలంలో పొగాకు సాగుచేశారని, ఈ ప్రాంతంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయకుండా అరకొరగా సాగుచేసిన ప్రాంతాల్లో కేంద్రాలు ఏర్పాటుచేశారని, ఈ ప్రాంత రైతులు దూరప్రాంతాల్లో ఏర్పాటుచేసిన కేంద్రాలకు తరలించాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు పాల్పడుతున్నారని, కనీసం మద్దతు ధరతో పనిలేకుండా పండించిన ప్రతి కేజీ పొగాకును కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ హేనాప్రియ, ఏవో సుబ్రహ్మణ్యంలకు వినతిపత్రాలు అందజేశారు. స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఆందోళన విరమించేది లేదంటూ కార్యాలయం ఎదుటే బైఠాయించి నినాదాలు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్‌ఐ మధుపవన్, ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రభుత్వ అనుమతులు రాగానే కొనుగోలు ప్రారంభిస్తారని తెలిపారు. అనుమతులతో పనిలేదని స్పష్టమైన హామీ ఇవ్వాలని రైతులు కోరడంతో మంగళవారం గుంటూరు మార్క్‌ఫెడ్ అధికారులు, కలెక్టరు రైతులతో మాట్లాడి కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో రైతుసంఘ నాయకులు నాగేశ్వరరావు, కాపు అప్పయ్య, పానుబోతుల ప్రసాద్, కాకుమాను రమేష్, పుసులూరు రమేష్, ఎన్ చినబాబు, గద్దె నాగేశ్వరరావు, బి.హనుమంతరావు, కేవీ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కుట్రలతో కరేడు ఉద్యమాన్ని ఆపలేరు

● రామచంద్ర యాదవ్



మాట్లాడుతున్న బోడె రామచంద్ర యాదవ్

మంగళగిరి, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): కరేడు రైతులకు మద్దతుగా తాను వెళ్తే అడుగడుగునా అడ్డుకునే యత్నం చేస్తున్నారని, ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా కరేడు ఉద్యమం ఆగదని బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ చెప్పారు. మంగళగిరిలోని బీసీవై పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కరేడు ఉద్యమానికి బీసీవై పార్టీ అండగా ఉంటుందని, రైతుల నుంచి ఒక్క సెంటుభూమి తీసుకున్నా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. తక్కెళ్లపాడులో శ్రీకృష్ణుడి రూపంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగించేందుకు సహకరించిన మంత్రి నారా లోకేశ్, నిర్వాహకులు, గ్రామస్తులకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రెండు తెలుగురాష్ట్రాల్లో గతంలో శ్రీకృష్ణుడి రూపంలో ఏర్పాటుచేసిన విగ్రహాలను వెంటనే తొలగించేలా ముఖ్యమంత్రులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై త్వరలోనే కోర్టులను ఆశ్రయించి న్యాయ పోరాటం చేస్తామని రామచంద్ర యాదవ్ స్పష్టం చేశారు.

సమతుల, పోషకాహారంపై అవగాహన

తాడేపల్లి (పెనుమాక), ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): పెనుమాకలో స్మార్ట్ విలేజ్ రివల్యూషన్ కార్యక్రమం కింద కేఎల్ యూనివర్సిటీలోని ఈసీఈ, ట్రిపుల్ ఈ, సీఎస్ఈ విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులు సమ తుల ఆహారం, పోషకాహారంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్వీఆర్ కోఆర్డినేటర్‌లు పి.సత్యనారాయణ, టి.శివకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబాల ఆహారపు అలవాట్లు, పోషకాహారంపై అవగాహన, గర్భిణులు, బాలింతల ఆహారపు జాగ్రత్తలు, పిల్లల పెరుగుదలలో పోషకాహార ప్రాధాన్యం వంటి అంశాలపై సర్వే నిర్వహించారన్నారు. కార్యక్రమంలో ఎస్వీఆర్ కోఆర్డినేటర్‌లు పి.సత్యనారాయణ, టి.శివకృష్ణ పాల్గొన్నారు.



పుల్లడిగుంటలో మట్టి గణనాథుని విగ్రహాల పంపిణీ

వట్టిచెరుకూరు, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని పుల్లడిగుంటలో వినాయకచవితి సందర్భంగా గణనాథుని మట్టి ప్రతిమలను మాజీ జడ్పీటీసీ ఉప్పుటూరి సీతామహాలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె తనయుడు ఎన్ఆర్ఐ ఉప్పుటూరి రామ్‌చౌదరి సహకారంతో ఆయన తండ్రి చినరాములు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉప్పుటూరి సేవా ట్రస్ట్ ద్వారా సోమవారం పంపిణీ చేశారు.

మట్టి గణనాథుని విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఉప్పుటూరి చిన రాములు

ఇప్పటం పీఏసీఎస్ చైర్మన్‌గా పోకల ప్రమాణస్వీకారం



బాధ్యతలు స్వీకరించిన పోకల బాపయ్య

తాడేపల్లి(ఇప్పటం), ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం ఇప్పటం పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా చిర్రావూరు గ్రామానికి చెందిన పోకల బాపయ్య సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇన్‌చార్జి సీసీవో ఆర్ రమేష్ అయనతోపాటు డైరెక్టర్లుగా వడ్డేశ్వరంనకు చెందిన కత్తిక శ్రీరాములు, మెల్లెంపూడికి చెందిన ఆరుమళ్ల సంజీవరెడ్డిలతో కూడా ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, మండల అధ్యక్షుడు దాసరి కృష్ణ, కొల్లి శేషు, కొమ్మారెడ్డి కిరణ్, కాట్రగడ్డ మధు, బొర్రా కృష్ణవందన, కాసరగడ్డ శ్రీనివాసరావు, నల్లిబోయిన శ్రీనివాసరావు, మంగళగిరి, పెనుమాక పీఏసీఎస్ అధ్యక్షులు గాదె పిచ్చిరెడ్డి, కళ్లం గోవింద రెడ్డి, సీపీఎం నేత కాట్రగడ్డ శివరామకృష్ణయ్య, జనసేన నేతలు సామల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కర్మకాండల సత్రం ప్రారంభం

తాడేపల్లి టౌన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సొంత నిధులతో సీతానగరం పుష్కర ఘాట్ వద్ద నిర్మించిన కర్మకాండల సత్రాన్ని కూటమి నేతలు సోమవారం ప్రారంభించారు. స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు మంత్రి నారా లోకేశ్ సుమారు రూ.8లక్షలతో నిర్మించారు. దీంతో స్థానికులు మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు ఈ సత్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో వల్లభనేని వెంకట్రావు, జనసేన నేత అంబటి తిరుపతిరావు, బీజేపీ నేత వల్లూరి శివరామకృష్ణ, టీడీపీ నేతలు దారా దాసు, మేకా షుల్లారెడ్డి దానబోయిన సుందరరావుయాదవ్, అద్దంకి మురళి, ఇట్టా పెంచలయ్య పాల్గొన్నారు.



కర్మకాండల సత్రాన్ని ప్రారంభిస్తున్న కూటమి నాయకులు

ఇతర రాష్ట్రాల్లో చదివినవారిని స్థానికులుగా గుర్తించాలి

● ఉండవల్లి శ్రీదేవికి వినతి




ఉండవల్లి శ్రీదేవికి వినతిపత్రం అందిస్తున్న అరుంధతీ ఫౌండేషన్ గ్రూప్ సభ్యులు

తాడేపల్లి టౌన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): స్కీమ్ ఫర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఫర్ స్టూడెంట్స్ ఇన్ హైస్కూల్ ఇన్ టార్గెట్ ఏరియాస్ శ్రేష్ఠ ద్వారా ఇతర రాష్ట్రాల్లో చదివిన విద్యార్థులను స్థానికులుగా పరిగణించేలా మార్గదర్శకాలు ఇవ్వాలని కోరుతూ అరుంధతీ ఫౌండేషన్ గ్రూప్ సభ్యులు సోమవారం రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఉండ వల్లి శ్రీదేవికి వినతిపత్రం అందించారు. ఇటీవల ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీవో ఎంఎస్ నెం.20/25వల్ల తొమ్మిది నుంచి ఇంటర్ వరకు ఏదైనా ఒక తరగతి ఇతర రాష్ట్రాల్లో చదివిన విద్యార్థులను స్థానికేతరులుగా పరిగణిస్తున్నారని, ప్రవేశపరీక్షల్లో మంచి ర్యాంక్ సాధించినప్పటికీ మెరుగైన కళాశాలల్లో సీట్లు పొందలేక ఎస్సీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్నారు. కావున శ్రేష్ఠ వంటి ప్రత్యేక పథకం ద్వారా ఎన్నికైన విద్యార్థులను స్థానికత అంశం నుంచి మినహాయించాలని వినతి పత్రం అందించారు. ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ ఈ విషయం సీఎం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అరుంధతీ ఫౌండేషన్ డైరెక్టర్ యాసారపు వెంకటేష్, శ్రేష్ఠ పేరెంట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పాటిబండ్ల సుధాకరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం బ్యారేజి వద్ద కొనసాగుతున్న వరద ఉధృతి

● దిగువకు 3లక్షల 6 వేల 900 క్యూసెక్కులు

● డెల్టా కాలువలకు 18వేల 403 క్యూసెక్కులు



ప్రకాశం బ్యారేజి దిగువకు విడుదల అవుతున్న వరదనీరు

తాడేపల్లి టౌన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల తగ్గించడంతో ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణా నది వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన వున్న పులిచింతల ప్రాజెక్టుతోపాటు బ్యారేజి ఎగువన ఉన్న కీసర, మున్నేరు, వెలగలేరు, తదితర ప్రధాన వాగుల నుంచి 3లక్షల 25 వేల 303 క్యూసెక్కుల వరదనీరు సోమవారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతున్నట్టు ఇరిగేషన్ శాఖ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వా యర్‌లో 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా దిగువకు 3 లక్షల 06 వేల 900 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అలాగే తూర్పు డెల్టా కాలువకు 10 వేల 187 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 8 వేల 216 క్యూసెక్కులు వదులుతుండగా గుంటూరు ఛానల్‌కు, కాలువలకు నీటి విడుదల నిలిపివేసినట్టు జేఈ తెలిపారు.

బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన మండల్



బీపీ మండల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కేసన, నేతలు

మంగళగిరి సిటీ, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): బడుగుల ఆరాధ్య దైవం బీపీ మండల్ వెనుకబడిన తరగతులకు చెందిన ఓబీసీల జీవితాల్లో వెలుగులు నింపారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. మండల్ జయంతిని పురస్కరించుకుని మంగళగిరిలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నేతలు ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. శంకరరావు మాట్లాడుతూ బీపీ మండల్ ధనస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ తన జీవిత కాల మంతా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్, నేతలు శివరాం బాబాజీ, కేసన కోటేశ్వరరావు, వాకా వెంక టేశ్వరరావు, ఎ.శ్రీనివాస్, జంజనం వరప్రసాద్, దానా గౌడ్, సిరాజ్, శివ, గోపి, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

మంగళగిరి సిటీ, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి పట్టణంలో పలువురు లబ్ధిదారులకు స్థానిక నేతలు సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. గండాలయపేటకు చెందిన గుంటి వీరాస్వామికి రూ.52,543, మార్కండేయ కాలనీకి చెందిన మోరు సత్యవతికి రూ.23,920, ఇస్లాంపేటకు చెందిన షేక్ గౌసియాకు రూ.20,541, టిడ్కో ప్రాంతానికి చెందిన వెంగల మల్లేశ్వరికి రూ.37,836లు, కూరగాయల మార్కెట్‌కు చెందిన తిరువీధుల పద్మావతికి రూ.40,112లు, టిప్పర్ల బజారుకు చెందిన మొహమ్మద్ ఆసిఫ్ అహ్మద్ కు రూ.42,500లు, కొత్తపేటకు చెందిన బూదాటి మల్లేశ్వరికి రూ.87,226లు, గాడిపర్తి క్రాంతికి రూ.28,437లు, టిప్పర్ల బజారుకు చెందిన షేక్ షరీఫున్‌కు రూ.27,341లు, కూరగాయల మార్కెట్ ప్రాంతానికి చెందిన మంద్రు నిర్మలకు రూ.20 వేల విలువైన చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పడవల మహేష్, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నేతలు అబ్దుల్ మజీద్, వాసా పద్మ, రంగిశెట్టి నరేంద్ర, షేక్ ఖదీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

యూరియా నిల్వ చేస్తే డీలర్ల లైసెన్స్ రద్దు చేస్తాం

● వ్యవసాయ అధికారి లక్ష్మి

మేడికొండూరు, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): ఉద్దేశపూర్వకంగా ఎవరైనా డీలర్లు యూరియా నిల్వచేస్తే డీలర్ల లైసెన్స్ రద్దు చేస్తామని ఏవో లక్ష్మి హెచ్చరించారు. మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 8వేల ఎకరాలకు 340 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని, ఇప్పటికే 250 మెట్రిక్‌టన్నుల యూరియాను రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తామని చెప్పారు. దుకాణాల వారు యూరియా నిల్వను ఉంచినట్లయితే వారి లైసెన్స్ రద్దు చేస్తామని ఆమె హెచ్చరించారు.

ఎరువుల కృత్రిమ కొరత సృష్టించొద్దు

పెదనందిపాడు, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని ఏవో సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక ఎరువుల దుకాణాలను సోమవారం తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలను, రికార్డులను పరిశీలించారు. అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

నేడు శివాజీ చౌక్‌లో మట్టి గణపతులు పంపిణీ

తెనాలి అర్బన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): పర్యావరణాన్ని పరిరక్షించే ఆలోచనతో ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజించాలని రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర రావు కోరారు. క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం శివాజీ చౌక్‌లో మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేస్తామన్నారు. పూజకు ఉపయోగించే ఆకులు, పూలను ఎరువుగా చేసి మొక్కలకు ఉపయోగించుకోవాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయన రంగులతో చేసే విగ్రహాల వలన నదీ జలాలు కలుషితం అవుతాయని మట్టి గణపతులను పూజించాలన్నారు.

సాగునీటి సమస్యను పరిష్కరించాలని వినతి

తెనాలి అర్బన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పినపాడు రైతులకు సాగునీటి సమస్యలు పరిష్కరించాలని సబ్ కలెక్టర్ సంజన సింహాకు సోమవారం వినతి పత్రం అందజేశారు. పడమర కాల్వ నుంచి పెట్రోల్ బంకు వద్ద తూముల ద్వారా వచ్చే కాల్వపై పాండురంగపేట పశు వైద్యశాల వద్ద ఉన్న వంతెన పగలగొట్టి సాగునీరు పారకుండా చేశారని తగిన చర్యలు తీసుకుని నీరు వచ్చేలా చూడాలని గ్రామస్థులు శ్రీనివాసరావు తదితరులు వినతిపత్రంలో పేర్కొన్నారు.

తెనాలిని జిల్లాగా ప్రకటించేందుకు చర్యలు తీసుకోవాలి

తెనాలి అర్బన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఎంతో చరిత్ర ఉన్న తెనాలిని జిల్లా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘ సభ్యులు కోరారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ సంజనా సింహాకు వినతిపత్రం అందజేశారు. తెనాలి తాలూకాగా పూర్వం నుంచి పేరుగాంచిందని, వేమూరు నియోజకవర్గాన్ని తెనాలిలో విలీనం చేసి జిల్లా చేయాలని కోరారు. ఇందుకోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని సంఘ అధ్యక్షుడు దర్శి శివకోటేశ్వరరావు, చిరంజీవి, రాజేష్, సత్యనారాయణ, శంకరరావు, సోమయ్యశాస్త్రి, వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.

చేబ్రోలు ఎస్‌ఐగా వీరనారాయణ బాధ్యతల స్వీకారం



పొన్నూరు టౌన్ (చేబ్రోలు), ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు ఎస్‌ఐగా వీరనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వీరనారాయణ నల్లపాడు ఎస్‌ఐగా పనిచేస్తూ ఎస్పీ ఆదేశాల మేరకు చేబ్రోలు బదిలీపై వచ్చారు. చేబ్రోలు ఎస్‌ఐగా పనిచేస్తున్న వెంకటకృష్ణ వీఆర్‌కు వెళ్లారు. నూతన ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించిన వీరనారాయణను పోలీస్ సిబ్బంది మార్యదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలియజేశారు.

నేత్రదాన పక్షోత్సవాలు

తెనాలి అర్బన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): సామాజిక సేవ సంస్థ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత నేత్ర పరీక్షలు, నేత్రదాన అవగాహన సదస్సు నిర్వహించారు. రచయిత ముత్తేవి రవీంద్రనాథ్ మాట్లాడుతూ, బాల బాలికలు దృష్టి లోపాలు లేకుండా చూసుకోవాలని నేత్రదానం చేయడం వల్ల పలువురికి చూపునిచ్చిన వారవుతారని అవగాహన కల్పించారు. సెప్టెంబరు 8వ తేదీ వరకు జరిగే పక్షోత్సవాల్లో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు కంటి పరీక్షలు చేస్తామన్నారు. వైద్యులు పుల్లారావు, భాస్కర్, రాజ్యలక్ష్మీ మాట్లాడారు.

గ్రీవెన్స్‌కు 12 దరఖాస్తులు

తెనాలి అర్బన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 12 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు. రెవెన్యూ 3, మున్సిపల్ 3, పంచాయితీరాజ్ 2, పోలీసు, మెడికల్, సబ్ రిజిస్టర్, విద్యుత్ శాఖలకు సంబంధించి ఒక్కో దరఖాస్తు వచ్చాయని తెలిపారు.

పీజీఆర్ఎస్‌కు 10 అర్జీలు



అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్

పొన్నూరుటౌన్, ఆగస్టు25(ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న పిజీఆర్ఎస్ కార్యక్రమానికి 10 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ జియావుల్ హక్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు రెవెన్యూ సంబంధించిన 6 అర్జీలు, డ్వాక్రాకు సంబంధించిన 2, సర్వే కోసం 2 అర్జీలు అందాయి. కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

200 మందికి వైద్య పరీక్షలు

పొన్నూరుటౌన్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో సోమవారం నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో 200 మందికి ఉచిత వైద్య సేవలు అందించారు. ఫ్రీ గ్రేస్ సంస్థ నిర్వాహకుడే డాక్టర్ నిస్సీ జోసఫ్ ఆధ్వర్యంలో ఈ మెడికల్ క్యాంప్‌లు నిర్వహించారు. శిబిరంలో పేదలకు పలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శేఖర్, డాక్టర్ డెహనాజ్, డాక్టర్ మాధవి, డాక్టర్ చశ్వంత్, వైద్య సిబ్బంది, పాస్టర్ రవి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠపురంలో నేడు వరాహ స్వామి జయంతి

తెనాలి అర్బన్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): వైకుంఠపురం ఆలయంలో మంగళవారం వరాహ స్వామి జయంతి వేడుకలు నిర్వహిస్తామని ఈవో అనుపమ తెలిపారు. వరాహ స్వామి ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరుగుతాయని భక్తులు పాల్గొని స్వామిని దర్శించి తరించాలని కోరారు.

ఖాళీ స్థలాల్లో నీటి నిల్వతో దోమల వ్యాప్తి



ఖాళీ స్థలంలో నిలబడిన వర్షం నీరు

తెనాలి అర్బన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): వర్షా కాలంలో పట్టణంలోని పలు ఖాళీ స్థలాల్లో నీరు నిలిచిపోతోంది. ఫలితంగా దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. పట్టణంలో పలు ప్రాంతాల్లో ఖాళీ స్థలాలలో పిచ్చి చెట్లు, ముళ్ల చెట్లు పెరిగిపోయి చిన్న సైజు అడవిని తలపిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా వీటి సమస్య మున్సిపల్ అధికారుల దృష్టికి వచ్చినప్పటికీ తగిన చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు దారి తీస్తున్నాయి. పలుచోట్ల యజమానులను గుర్తించినప్పటికీ వారిని హెచ్చరించి ఎప్పటికప్పుడు శుభ్రం చేయించే బాధ్యత తీసుకోకపోవడంతో ఆ పరిసరాల ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోజుల తరబడి నీటి నిల్వ కారణంగా దోమల వ్యాప్తి పెరుగుతోంది. దోమల వలన పలు రోగాలు ప్రబలుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లోనే దోమల బెడద ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ అధికారులు ఫాగింగ్ చేస్తున్నప్పటికీ ప్రయోజనం కలగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ అధికారులు స్పందించి ఖాళీ స్థలాలు శుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని పరిసరప్రాంత ప్రజలు కోరుతున్నారు.

మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు



11వ వార్డులో మురుగునీటి నిల్వలను పరిశీలిస్తున్న కమిషనర్ రమేష్ బాబు తదితరులు

పొన్నూరుటౌన్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): గృహాల పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు తెలిపారు. సోమవారం పొన్నూరు పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా 11వ వార్డులో గృహాల పరిసరాలలో నిల్వ ఉన్న మురుగునీటిని పరిశీలించి పారిశుధ్య సిబ్బందికి మురుగు నీటి తరలింపుపై ఆదేశాలు జారీ చేశారు. అలాగే మంచినీటి కుళాయిల లీకేజీ సమస్యను పరిష్కరించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గృహాల యజమానులు కూడా తమ పరిసరాల్లో, సొంత స్థలాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే వినాయక చవితి పండుగ సందర్భంగా పొన్నూరు పట్టణంలో ఏర్పాటు చేసే పందిళ్ళ వద్ద పారిశుధ్య చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మండపాల నిర్వహకులు తమకు సమాచారం అందిస్తే పూజలు నిర్వహించే రోజుల్లో పారిశుధ్య చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

పంట పొలాలకు సాగునీరు విడుదల చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న బీజేపీ నాయకులు

పొన్నూరుటౌన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వల్లభరావు పాలెం గ్రామ పంట భూములకు సాగునీరు వీడుదల చేయాలని బీజేపీ నాయకులు తహసిల్దార్ జియావుల్ హక్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం ఆయనను కలిసి వినతిపత్రం అందించారు. నిన్న మొన్నటి వరకు భారీ వర్షాలతో పంట నీట మునిగిందని, అదే పంట భూముల్లో నేడు సాగు నీరందక పంటలు ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే ఎరువులు సకాలంలో అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని యూరియా అందుబాటులో ఉంచాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకట్రావు, రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగంగా మద్యం తాగితే చర్యలు

● ఎక్సైజ్ సీఐ వెంకటాచలం
● పర్మిట్ రూములు వినియోగించుకోవాలి
● డివిజన్ వ్యాప్తంగా 27 మద్యం షాపులు 19 బార్లు



ఎక్సైజ్ సీఐ వెంకటాచలం

తెనాలి క్రైం, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెనాలి ఎక్సైజ్ సీఐ ఎ.వెంకటాచలం హెచ్చరించారు. ప్రభుత్వం అందిస్తున్న మద్యం విధానం గురించి ఎక్సైజ్ సీఐ ఎ.వెంకటాచలం ఆంధ్రజ్యోతికి వివరించారు. ఇప్పటికే బహిరంగ మద్యపానంపై 21 కేసులు, బెల్టుషాపుల నిర్వహణపై 31కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. వైన్‌షాపులు, బార్‌షాపుల యజమానులు తప్పనిసరిగా ఎక్సైజ్ శాఖ నిబంధనలు పాటించాలని సీఐ వివరించారు. ప్రభుత్వం వైన్‌షాపులు, బార్లు నిర్వహణ విషయంలో గతంలో కంటే నిర్వాహకులకు అనేక వెసులుబాట్లు కల్పించిందన్నారు. గతంలో బార్‌ల లైసెన్స్ ఫీజు రూ.10 లక్షలు ఉంటే ఈ ప్రభుత్వం రూ.5 లక్షలకు తగ్గించిందన్నారు. బార్ల నిర్వహణ కాలం కూడా అదనంగా రెండు గంటల పాటు పొడిగించినట్లు తెలిపారు. బార్ లైసెన్స్ ఫీజు రూ.55 లక్షలు కాగా దానిని ఆరు విడతల్లో చెల్లించుకునే వెసులుబాటు కల్పించిందన్నారు. దీని వలన నిర్వాహకులకు కూడా ఊరట కలుగుతుందన్నారు. బార్ లైసెన్స్ కాలపరిమితి సెప్టెంబరు 1 నుంచి 2028 ఆగస్టు 31 వరకు మూడు సంవత్సరాల పాటు ఉంటుందన్నారు. తెనాలి మున్సిపాలిటీ పరిధిలో 19 బార్‌లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, వైన్ షాపులు తమ కార్యాలయాల పరిధిలో 27వరకు ఉన్నాయన్నారు. ఈ 27 వైన్‌షాపుల వలన రూ.22కోట్ల ఆదాయం చేకూరుతుందన్నారు. 19 బార్ల నుంచి రూ.9కోట్ల వరకు ఆదాయం లభించే అవకాశం ఉందన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన పర్మిట్ రూములకు ఏడాదికి ఒక్కొక్క షాపు నుంచి రూ.7.50 లక్షలు చెల్లించవలసి ఉంటుందన్నారు.

వినాయక చవితి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

● విగ్రహాల కొనుగోలులో భక్తులు బిజీ ● గ్రామాలు, పట్టణంలో మొదలైన సందడి

తెనాలి అర్బన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి ఉత్సవాలకు పట్టణంలో భక్త సంఘాలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.



నాజరుపేట క్రేజీ యూత్ ఏర్పాటు చేసిన మట్టి గణపతి



గిరి రోడ్డులో గణపతి ఉత్సవాలకు విద్యుత్ దీపాలంకరణ

బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాలలో వినాయక మండపాలను ఏర్పాటు చేసేందుకు వేదికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే పలు చోట్ల విగ్రహాలు తరలించి వీధులను విద్యుత్ దీపాలు, అలంకారాలతో ముస్తాబు చేస్తున్నారు. విజయవాడ రోడ్డులో వీఎస్ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాల ఎదుట ఉన్న భారీ గణపతి విగ్రహానికి పండుగ పురస్కరించుకుని రంగులతో తీర్చిదిద్దారు. నాజరుపేటలో క్రేజీ యూత్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నాగారం నుంచి తెచ్చిన మట్టి గణపతిని పూజలకు సిద్ధం చేశారు. కాషాయ వస్త్రాలు ధరించి చేతిలో తంబూరతో మూషిక వాహనంపై ఉన్న పర్యావరణ గణపతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పట్టణంలోని గిరి రోడ్డులో గణపతి ఆలయం నుండి రామాలయం వరకు విద్యుత్ దీపాలతో అలంకరించారు. గంగానమ్మపేటలో గణపతి వేదికలకు విశేష అలంకరణ చేస్తున్నారు. పట్టణంలోని చెంచుపేటలో విక్రయిస్తున్న పెద్ద, చిన్న విగ్రహాలను చవితి వేడుకలకు కొనుగోలు చేసి వాహనాలలో తరలిస్తున్నారు. పెద్ద విగ్రహాల విక్రయాలు బాగున్నాయని వ్యాపారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రైల్వేస్టేషన్ రోడ్డులో చవితి వేడుకలకు కొనుగోలు చేసే వారితో పూల దుకాణాలు కిటకిటలాడుతున్నాయి.

మద్యం వ్యసనానికి యువకుడు బలి

పొన్నూరుటౌన్ (చేబ్రోలు), ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): మద్యం వ్యసనానికి గురై యువకుడు మృతి చెందిన సంఘటన చేబ్రోలులో చోటుచేసుకుంది. చేబ్రోలు పోలీసుల వివరాల ప్రకారం ఒడిస్సా రాష్ట్రంలోని గంజాం జిల్లా ఫాసి గ్రామానికి చెందిన మిధున్ మండల్ (30) కొంతకాలంగా భార్యతో కలిసి స్థానిక మిల్లులో పని చేస్తున్నాడు. మద్యానికి బానిసైన మిథున్ మండల్ మూడు రోజులుగా ఆహారం లేకుండా మద్యం తాగుతూ గడపడం వల్ల అనారోగ్యానికి గురై ఆదివారం రాత్రి మృతి చెందాడు. మిథున్ మండల్ మృతిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమసిన ఎన్టీఆర్ విగ్రహ వివాదం

● శ్రీకృష్ణుడి వేషధారణలో ఉన్న విగ్రహం తొలగింపు
● లోకేశ్ చొరవతో ముగిసిన వివాదం
● నూతన విగ్రహ ప్రతిష్ఠ



నూతనంగా ప్రతిష్ఠించిన ఎన్టీఆర్ విగ్రహం

పెదకాకాని, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): పెదకాకాని మండలం తక్కెళ్లపాడులో శ్రీకృష్ణుడి వేషధారణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు పై నెలకొన్న వివాదం సమసిపోయింది. శ్రీకృష్ణుడి వేషధారణలో ఎన్టీ రామారావు విగ్రహం ఏర్పాటుపై రాష్ట్ర వ్యాప్తం గా హిందూ సంఘాలు, యాదవ సంఘాల మనోభావాలు దెబ్బతిన్నాయంటూ బీసీవై రాష్ట్ర అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ ఛలో తక్కెళ్లపాడు పిలుపునివ్వడంతో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ చొరవ తీసుకుని ఆ వివాదాన్ని పరిష్కరించేందుకు పూనుకున్నారు. తక్కెళ్లపాడులోని తెలుగు దేశం పార్టీ శ్రేణులను శ్రీకృష్ణుడి రూపంలో ఉన్న విగ్రహం మార్పు చేయాలని, ఆ స్థానంలో సాధారణ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. దీంతో గ్రామస్థులు కూడా సానుకూలంగా స్పందించారు. ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా శ్రీకృష్ణుడి వేషధారణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగించి, అదే స్థానంలో ఎన్టీఆర్ సాధారణ విగ్రహాన్ని నెలకొల్పారు. దీంతో ఎటువంటి వివాదాలు లేకుండా సమస్య తొలగిపోయింది.

ఆటో కార్మికులను ఆదుకోవాలి



నిరసన తెలుపుతున్న ఆటో కార్మికులు

తెనాలి అర్బన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : స్త్రీ శక్తి పథకం కారణంగా ఉపాధి కోల్పోతున్న ఆటో కార్మికులను ఆదుకోవాలని కోరు తూ సోమవారం ఆర్టీసీ బస్‌స్టేషన్ వద్ద వంతెనపై ఆటో డ్రైవర్లు నిరసన తెలిపారు. ఈ పథకం కారణంగా ఆటో ఎక్కే ప్రయాణికులు లేకపోవడంతో తమకు ఖర్చులు కూడా రావడం లేదని ప్రభుత్వం తమను గురించి కూడా పట్టించుకోవాలని కోరారు.

సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థికి డీఎస్సీలో అర్హత



రఘు

పొన్నూరుటౌన్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): పొన్నూరు పట్టణంలోని సాక్షి బావన్నారాయణ స్వామి సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థి డీఎస్సీలో ఐదో ర్యాంకు సాధించాడు. సంస్కృత కళాశాలలో 2006-10 సంవత్సరంలో విద్యనభ్యసించిన చక్రవర్తుల రఘు డీఎస్సీ స్కూల్ అసిస్టెంట్‌లో 5వ ర్యాంకు, టీజీటీలో 12వ ర్యాంకు ప్రకాశం జిల్లా తరపున సాధించాడు. డీఎస్సీలో మెరిట్లో ర్యాంకు సాధించిన రఘును కళాశాల పూర్వ విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

అంగన్‌వాడీలకు పింఛన్ల బాధ్యత తొలగించాలి

● ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శివసాంబిరెడ్డి



తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న అంగన్‌వాడీలు

కొల్లిపర, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): పెన్షన్లు ఇచ్చే బాధ్యత నుంచి అంగన్‌వాడీలను తొలిగించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. సోమవారం కొల్లిపర తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సిద్ధార్థకు అంగన్‌వాడీలతో కలిసి ఆయన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు నిర్మలాజ్యోతి, ఎం. సీతమ్మ, ఎస్. శ్రీలక్ష్మిదేవి, ఎం.జ్యోతి, టి. లావణ్య, ఎం. వసంతకుమారి తదితరులు పాల్గొన్నారు.



సత్కారం అందుకుంటున్న కళాకారుడు ఆదినారాయణ

కళాకారుడు ఆదినారాయణకు రజిత కిరీటం

తెనాలి అర్బన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన ప్రముఖ కళాకారుడు ఆరాధ్యుల ఆదినారాయణ రజిత కిరీట సత్కారం అందుకున్నారు. గుంటూరు గౌరీశంకర్ నాట్యమండలి ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను కళాజ్యోత్స్న బిరుదుతో సత్కరించారు. గానకోకిల ఏవీ సుబ్బారావు వారసులుగా కళారంగానికి ఆరాధ్యుల అందిస్తున్న సేవలను గుర్తించి ఈ సత్కారం అందించారు. మున్నంగి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, అశోక్, సూర్య, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉమా శంకర్‌కు మదర్ థెరిసా పురస్కారం



మదర్ థెరిసా జాతీయ ప్రేరణ పురస్కారం అందుకుంటున్న ఉమాశంకర్

పొన్నూరు టౌన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరమలశెట్టి ఉమాశంకర్‌కు మదర్ థెరిసా జాతీయ ప్రేరణ పురస్కారం లభించింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావుల పాలెంలో సీఆర్‌సీ ఫంక్షన్ హాల్లో మదర్ థెరీసా ఎడ్యుకేషనల్ సొసైటీ 17వ వార్షికోత్సవం సందర్భంగా మదర్ థెరీసా జాతీయ ప్రధాన పురస్కారాలను ఆదివారం అందజేశారు. పొన్నూరు పట్టణానికి చెందిన తిరుమలశెట్టి ఉమా శంకర్ మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ పేరుతో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ వేలాది మందితో రక్తదానం చేయిస్తున్నారు. నిరుపేదలకు వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో తిరుమలశెట్టి ఉమాశంకర్ ఈ జాతీయ ప్రేరణ పురస్కారాన్ని మదర్ థెరీసా ఎడ్యుకేషన్ సొసైటీ అందజేసింది. సంస్థ ఛైర్మన్ డాక్టర్ దిడ్ల కిషోర్, డాక్టర్ వడియార్, ఇన్‌స్పెక్టర్ రమణమ్మ ఈ అవార్డును అందజేశారు.

మున్సిపాలిటీలో మురిగిపోతున్న నిధులు



కమిషనర్‌కు వినతి పత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

తెనాలి క్రైం, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : తెనాలి మున్సిపాలిటీకి వివిధ అభివృద్ధి పథకాల కోసం ప్రభుత్వం అందిస్తున్న నిధులను అధికారులు సకాలంలో సద్వినియోగం చేసుకోలేకపోవడంతో అవి మురిగిపోతున్నాయని సీపీఎం నాయకులు ఆరోపించారు. సోమవారం మున్సిపాలిటీలో జరిగిన సీఆర్ఎస్ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్‌ని కలిసి వినతిపత్రం అందించారు. మున్సిపాలిటీలో వర్క్ కోసం టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు. కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉండటంతో పనులు చేయడానికి వారు ముందుకు రావడం లేదని 500 మీటర్ల సిమెంట్ రోడ్డు నిర్మాణం కోసం 13 నెలలుగా మున్సిపాలిటీ చుట్టూ తిరుగుతున్నా అధికారులు కనీస చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపించారు. సీపీఎం నాయకులు కేబీ ప్రసాద్, షేక్ హుస్సేన్‌వలి తదితరులు కమిషనర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

ఐరన్ స్క్రాప్‌తో విగ్రహాల రూపకల్పన ప్రశంసనీయం



ఐరన్ స్క్రాప్ విగ్రహాలను పరిశీలిస్తున్న అభిజిత్ గోఖలే

తెనాలి అర్బన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : ఐరన్ స్క్రాప్‌తో పలు విగ్రహాలను రూపొందించడం ప్రశంసనీయమని సంస్కార భారతి అఖిల భారత సంఘటన్ కార్యదర్శి అభిజిత్ గోఖలే చెప్పారు. పట్టణంలోని శిల్పులు కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర, శ్రీహర్షలు రూపొందిస్తున్న కాటూరి ఆర్ట్ గ్యాలరీని సోమవారం ఆయన సందర్శించారు. మూడు టన్నుల ఐరన్ స్క్రాప్‌తో తయారు చేసిన బుల్ విగ్రహం, ఛత్రపతి శివాజీ విగ్రహం ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. వివిధ రకాల లోహాలతో చేసిన విగ్రహాలు కూడా శిల్పకళను అద్భుతంగా చూపుతున్నాయని చెప్పారు. ఇంత మంచి కళాకారులు సంస్కార భారతి సభ్యులు కావడం సంఘానికి మంచి నిపుణులను అందించినట్లు అయ్యిందని చెప్పారు.

ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

● తహసీల్దార్ సిద్ధార్థ

కొల్లిపర, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఎరువులను అధికధరలకు అమ్మినట్లు తెలిస్తే చట్టపరమైన చర్యలు తీసు కుంటామని తహసీల్దార్ సిద్ధార్థ అన్నారు. సోమవారం మండలంలోని మున్నంగి, వల్లభాపురం, కొల్లిపర, తూములూరు, అత్తోట గ్రామాల్లో ఉన్న ఎరువుల షాపులను తనిఖీ చేశారు. స్టాక్ లిస్టును, గోడౌన్‌లో ఉన్న ఎరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ మండలంలో ఎరువుల కొరత లేదని రైతులకు అవసరమైన డీఏపీ, యూరియా పుష్కలంగా ఉన్నట్లు తెలిపారు. మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎరువులను అధిక దరలకు అమ్మిన ట్లు తెలిస్తే వారి లైసెన్సును రద్దు చేయనున్నట్లు తెలియజేశారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.



ఎరువుల షాపును తనిఖీ చేస్తున్న అధికారులు